www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

సంపుటి - 2 సంచిక -345 శనివారం 8 మార్చి 2025 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -6 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

# గుజరాత్ మోడల్ కాదు

# తెలంగాణ రైజింగ్

## ఇండియా టుడే సదస్సులో రేవంత్ రెడ్డి

**దక్షిణాది రాష్ట్రాలపై ప్రతీకారం తీర్చుకోవడానికే... డీలిమిటేషన్**

**దక్షిణాదిలో బీజేపీకి తగిన ప్రాతినిధ్యం లేదని వెల్లడి**

**ఏ ఒక్క దక్షిణాది రాష్ట్రంలోనూ అధికారంలో లేదని వివరణ**

**ఏపీలో కేవలం జూనియర్ భాగస్వామిగానే ఉందని వ్యాఖ్యలు**



న్యూఢిల్లీ,మార్చి 7(ప్రజావినికిడి: దక్షిణాది రాష్ట్రాలపై ప్రతీకారం తీర్చుకోవడానికే కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ నియోజకవర్గాల పునర్విభజన చేపడుతోందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. ఎక్కడా అధికారంలో లేమని, రామని తెలుసుకునే ఇలా కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. జనాభా ప్రాతిపదిక పేరుతో అన్యాయం చేసేందుక మోడీ ఎత్తులు వేస్తున్నారని ఆరోపించారు. ఈ మేరకు డీలిమిటేషన్ అంశంపై రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ అంశంపై అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. డీలిమిటేషన్‌పై తమిళనాడు నుంచి తీవ్రమైన వ్యతిరేకత వ్యక్తమవుతున్న వేళమిగతాది 2లో...

## గుజరాత్‌లో నేడు అంతర్జాతీయ మహిళాదినోత్సవం

**పాల్గొననున్న ప్రధాని మోడీ**



గాంధీనగర్, మార్చి 7(ప్రజావినికిడి: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గుజరాత్ లోని నవ్‌సారీ జిల్లాలో నిర్వహించబోయే ఉమెన్స్ డే వేడుకలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పాల్గొననున్నారు. ఈ కార్యక్రమానికి మహిళా పోలీసులే భద్రత కల్పించనుండటం విశేషం. ప్రధాని పాల్గొనే ఈ కార్యక్రమంలో కేవలం మహిళా పోలీసు సిబ్బందితో భద్రతా వ్యవస్థను ఏర్పాటు చేయనున్నటుమిగతాది 2లో...

## డీలిమిటేషన్ పై రాజుకుంటున్న నిప్పు

**ఏడు రాష్ట్రాల సీఎంలకు తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ లేఖ**

**డీలిమిటేషన్ పై దక్షిణాది రాష్ట్రాల్లో అసంతృప్తి**

**బాహాటంగా వ్యతిరేకిస్తున్న స్టాలిన్**

**22న చెన్నైలో జాయింట్ యాక్షన్ సమావేశం**

**వైసీపీ, బీఆర్ఎస్ లకు కూడా ఆహ్వానం**



మార్చి 7(ప్రజావినికిడి: లోక్ సభ స్థానాల పునర్ విభజన (డీలిమిటేషన్) అంశం దక్షిణాది రాష్ట్రాల్లో కాక పుట్టిస్తోంది. డీలిమిటేషన్ జరిగితే దక్షిణ భారతదేశంలో లోక్ సభ సీట్ల సంఖ్య తగ్గుతుందని.... జనాభా ఎక్కువగా ఉండే ఉత్తరాది రాష్ట్రాల్లో లోక్ సభ స్థానాల సంఖ్య పెరుగుతుందని అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా, తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ డీలిమిటేషన్ కు మిగతాది 2లో...

## మహిళలఆర్థికాభివృద్ధి ప్రత్యేక చర్యలు

**మహిళలను వ్యాపారులను చేసేందుకు ప్రణాళికలు**

**మహిళలందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు**

**: మంత్రి సీతక్క**



## రాష్ట్రానికి రక్షణ కవచం బిఆర్ఎస్సే



ఏప్రీల్ 27న జరిగే వేడుకలపై ప్రత్యేక సమావేశం

తెలంగాణ సమాజంగర్వించేలా వేడుకలు

రాష్ట్ర ప్రజలంతా భాగస్వాములే

పార్టీ ముఖ్య నేతలతో బిఆర్ఎస్ అధినేత కెసిఆర్

ఎనిమిది గంటల పాటు సుదీర్ఘంగా సాగిన సమావేశం 2లో.



## బకాయిల కోసం పరేషాన్ వద్దు

హైదరాబాద్:మార్చి 7(ప్రజావినికిడి: ఉద్యోగులు బకాయిల కో సం తిరగాల్సిన పనిలేదని, ఇప్పటికే పదివేల కోట్ల రూపాయల పెండింగ్ బిల్లులను క్లియర్ చేశామని, మిగిలిన పెం డింగ్ బిల్లులను త్వరితగతిని చెల్లిస్తామని ఉద్యోగుల జేఏసి సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హామీనిచ్చా రు. శుక్రవారం సచివాలయంలో ప్రభుత్వ ఉద్యోగుల జేఏ సి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా డిప్యూటీ సిఎం మాట్లాడుతూ దశాబ్దాలుగా పనిచేసిన ఉద్యోగులు దాచుకున్న డబ్బు కోసం పడుతున్న ఇబ్బందులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తాను అర్థం చేసుకొని ఒక నిర్ణయం తీసుకున్నామన్నారు.మిగతాది 2లో...

## తెలంగాణలో 21మంది ఐపీఎస్‌ల బదిలీ

హైదరాబాద్,మార్చి 7(ప్రజావినికిడి: :తెలంగాణ రాష్ట్రంలో 21 మంది ఐపీఎస్ అధికారులకు స్థాన చలనం కలిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. బదిలీ ఐన అధికారుల్లో ఒక అడిషనల్ డీజీ, ఇద్దరు ఐజీపీలు, ఇద్దరు డీఐజీలు ఉన్నారు. ఇద్దరు నాన్ క్యాడర్ ఎస్పీలకు సైతం స్థాన చలనం కల్పించారు. మిగిలిన 14 మంది ఎస్పీలను కూడా బదిలీ చేశారు. కరీంనగర్ పోలీస్ కమిషనర్‌గా గౌస్ ఆలంను నియమించారు. బదిలీ అయిన అధికారుల వివరాలు ఇలా ఉన్నాయి. కరీంనగర్ పోలీస్ కమిషనర్‌గా గౌస్ ఆలం, అదనపు డీజీ (పర్సనల్)గా అనిల్ కుమార్. అలాగే ఎస్పీఎఫ్ డైరెక్టర్‌గా కూడా అదనపు బాధ్యతలు. సీఐడీ డీజీగా ఎం.శ్రీనివాసులు, వరంగల్ కమిషనర్‌గా సన్‌ప్రీత్ సింగ్, నిజామాబాద్ కమిషనర్‌గా సాయి చైతన్య, రామగుండం కమిషనర్‌గా అంబర్ కిషోర్, ఇంటెలిజెన్స్ ఎస్పీగా సింధు శర్మ, భువనగిరి డీసీపీగా అకాంక్ష యాదవ్, మహిళా భద్రతా విభాగం ఎస్పీగా చేతన, నార్కోటిక్ బ్యూరో ఎస్పీగా రూపేష్, కామారెడ్డి ఎస్పీగా రాజేష్ చంద్ర, సంగారెడ్డి ఎస్పీగా పారితోష్ పంకజ్‌లు బదిలీ అయిన వారిలో ఉన్నారు.

## ఆర్టీసీ ఉద్యోగులకు 2.5శాతం డిఎ



2లో.

## నియోజకవర్గాలు ఒక్కటి కూడా తగ్గవు

**మహిళా దినోత్సవ శుభాకంక్షలు తెలిపిన కిషన్ రెడ్డి**

**మోడీ నాయకత్వంలో త్వరలో జనగణన**

**వచ్చే పార్లమెంట్ నాటికి మహిళా రిజర్వేషన్లు**



హైదరాబాద్‌మార్చి 7(ప్రజావినికిడి: త్వరలోనే మోదీ నేతృత్వంలో జన గణన జరగబోతుందని కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి తెలిపారు. అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాల పునర్విభజన జరగబోతుం దన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల నాటికి మహిళల రిజర్వేషన్లు అమలు అవుతాయని పేర్కొన్నారు. ఇప్పుడున్న స్థానాల్లో ఏ ఒక్క సీటు తగ్గకుండా అసెంబ్లీ, లోక్ సభ స్థానాల పునర్విభజన జరుగుతుందని వెల్లడించారు. మిగతాది 2లో...

# గుజరాత్ మోడల్ కాదు తెలంగాణ రైజింగ్

(మొదటి పేజీ తరువాయి)

'ఇండియా టుడే' నిర్వహించిన కాన్‌క్లేవ్‌లో రేవంత్ రెడ్డి శుక్రవారం మాట్లాడారు. 'దక్షిణాదిలో భాజపాకు తగిన ప్రాతినిధ్యం లేదు. మూడోసారి కేంద్రంలో అధికారంలోకి వచ్చినప్పటికీ.. ఆ పార్టీ సాధించిన 240లో దక్షిణాదిలో గెలిచింది కేవలం 29 స్థానాలే. దక్షిణాదిలోని ఏ ఒక్క రాష్ట్రంలో కూడా ఆ పార్టీ అధికారంలో లేదు. ఏపీలో జూనియర్ భాగస్వామిగా ఉంది. అందుకే ప్రతీకారం తీర్చుకోవాలని భాజపా భావిస్తోంది. ఉత్తరాది రాష్ట్రాలకు మేలు చేకూర్చేలా డీలిమిటేషన్‌కు సిద్ధమవుతోందని రేవంత్ రెడ్డి అన్నారు.కేంద్రం ఆదేశాల మేరకే దక్షణాది రాష్ట్రాలు కుటుంబ నియంత్రణను సమగ్రంగా అమలు చేశామని రేవంత్ రెడ్డి అన్నారు. మరో 30ఏళ్లు డీలిమిటేషన్ పక్రియను వాయిదా వేయాలని, అప్పుడు దక్షిణాది రాష్ట్రాల్లో జనాభా ఏవిధంగా పెరుగుతుందో చూడాలన్నారు. జనాభా ప్రాతిపదికన కాకుండా ప్రో రేటా విధానంలో సీట్ల పెంపు చేపడితే యూపీలో ప్రస్తుతం ఉన్న 80 సీట్లు 120కి పెరుగతాయన్నారు. తమిళనాడులో 39 నుంచి 60కి మాత్రమే చేరుతాయని అభిప్రాయపడ్డారు. కేవలం దక్షిణాదిలోనే కాదని ఉత్తరాదిలోని పంజాబ్ వంటి రాష్ట్రాలకూ డీలిమిటేషన్ వల్ల నష్టం జరుగుతుందని రేవంత్ రెడ్డి అన్నారు. యూపీ, బిహార్, రాజస్థాన్, మధ్యప్రదేశ్ వంటి బిమారీ రాష్ట్రాలకు మాత్రమే దీంతో లబ్ది జరుగుతుందని తెలిపారు..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలో పర్యటిస్తున్నారు. పర్యటనలో భాగంగా పలువురు ముఖ్య నేతలను కలవనున్నారు. మరోవైపు.. 'ఇండియా టుడే' మీడియా సంస్థ నిర్వహించిన కాంక్లేవ్ కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెబుతూ.. మీరు కన్ఫ్యూజ్ అయినట్టే మేము మూడు లక్షల కోట్లే అప్పు అనుకున్నాం.. కానీ లెక్కలు చూస్తే రూ.7 లక్షల కోట్లు అప్పు ఉందని అన్నారు. కేసీఆర్ మూడు లక్షల కోట్ల అప్పే అని చెప్పారన్నారు. తెలంగాణలో 21 వేల కోట్లు రైతులకు రుణమాఫీ.. మూడు నెలల్లో చేసింది తమ ప్రభుత్వమేనని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. నియోజకవర్గ పునర్విభజనలో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందని వెల్లడించారు. సౌత్ ప్రాతినిధ్యం తగ్గించే పనిలో బీజేపీ ఉందని పేర్కొన్నారు. కుటుంబ నియంత్రణకు సౌత్ ఇండియా ప్రజలు కట్టుబడి ఉన్నారు.. ఇప్పుడు జనాభా ప్రకారం నియోజక వర్గాల విభజన అంటే ఎలా..? అని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. మోడీ జన గణన చేస్తున్నారు.. దాంట్లో కుల గణన కూడా చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్ ఇచ్చింది కాంగ్రెస్ అని తెలిపారు. ఇప్పుడు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తాం అంటున్నామని చెప్పారు. మరోవైపు.. భాషను బలవంతంగా రుద్దొద్దని సూచించారు. ఎక్కువ మంది మాట్లాడే భాష హిందీ.. రెండో భాష తెలుగు అని చెప్పారు. సివిల్స్‌లో తెలుగుని తొలగించారని తెలిపారు. కాంగ్రెస్ కు యూత్ కాంగ్రెస్.. మహిళా కాంగ్రెస్ అనుబంధ సంఘాలు ఉన్నాయని వెల్లడించారు. కానీ మోడీకి ఈడీ, సీబీఐ, ఇన్‌కం టాక్స్‌లు అనుబంధ సంఘాలని విమర్శించారు.కాంగ్రెస్ ప్రజాస్వామ్యం ఎక్కువ.. అద్వానీ, మురళీమనోహర్ జోషి లాంటి వాళ్లను పక్కన పెడితే సైలెంట్‌గా ఉన్నారు.. తమ పార్టీలో రాజ్యసభ సీటు ఒక్కసారి ఇవ్వకపోతే జంతర మంతర్ లో ధర్నా చేస్తారు.. అంత ప్రజాస్వామ్యం ఉంటుంది కాంగ్రెస్ పార్టీలోనని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. బీజేపీలో అది సాధ్యమేనా అని అన్నారు. అదానీ 100 కోట్లు వెనక్కి ఇవ్వాలని పార్టీ చెప్పలేదు.. తాను భద్రాచలంలో రాముడి గుడి ఉందని చెప్పా.. మోడీ, అమిత్ షాలను పిలిచా ఇప్పటి వరకు రాలేదన్నారు. మరోవైపు.. హైదరాబాద్‌లో ఒలంపిక్స్ నిర్వహించండి అని తాను లేఖ రాశానని తెలిపారు. అహ్మదాబాద్ కంటే తమ దగ్గర ఇన్ఫ్రాస్టక్చర్ ఎక్కువ అని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

# మహిళలఆర్థికాభివృద్ధి ప్రత్యేక చర్యలు

హైదరాబాద్,మార్చి7ప్రజావినికిడి:

– మహిళల ఆర్థికాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలా చర్యలు తీసుకుంటుందని, అన్ని రంగాల్లో మహిళలకు ప్రజా ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి సీతక్క తెలిపారు. పెట్రోల్ పంపులు, ఆర్టీసీ అద్దె బస్సులను మహిళా సంఘాలకు కేటాయిస్తున్నామని స్పష్టం చేశారు. అదానీ అంబానీలకు ఫలితమైన సోలార్ విద్యుత్ ప్లాంట్లను ఆడబిడ్డలకు అందిస్తున్నామని ఉద్ఘాటించారు. త్వరలో మరిన్ని వ్యాపారాల్లోకి మహిళా సంఘాలను ప్రోత్సహించేందుకు ప్రయత్నాలు మొదలు పెట్టామని తెలిపారు. మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం యూసఫ్ గూడా లోని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఫర్ మైక్రో, స్మాల్, మీడియం ఎంటర్‌ప్రైజెస్ ప్రాంగణంలో మహిళా సాధికారత యాక్షన్ ప్లాన్ వర్క్ షాప్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి సీతక్క, సెర్ప్ సీఈఓ దివ్యా దేవరాజన్, విద్యార్థులు, సిబ్బంది, సెర్ప్ కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్స్, ఏపీఎంలు హాజరయ్యారు. ప్రగతికి చిహ్నంగా మొక్కలకు నీరు పోసి వర్క్ షాప్‌ను సీతక్క ప్రారంభించారు. పారిశ్రామిక రంగంలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచిన పలువురు ప్రముఖులను మంత్రి సీతక్క సన్మానించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడారు. అన్ని రంగాల్లో మహిళలకు సమాన అవకాశాలు సమాన వేతనాలు ఉండాలన్న లక్ష్యంతో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం.మహిళల కష్టానికి తగిన ఫలితం ఉండాలన్నదే మహిళా దినోత్సవ ఆవిర్భావానికి



కారణంగా నిలిచింది. భూగర్భం నుంచి అంతరిక్ష రంగం వరకు అన్ని రంగాల్లో మహిళలకు అవకాశాలు రావాలి. మహిళల కష్టానికి తగిన ఫలితం దక్కినప్పుడే నిజమైన మహిళా దినోత్సవం. మహిళలు ఎంత ఎత్తుకు ఎదిగిన వివక్షత కొనసాగుతూనే ఉంది. మహిళలు ఎమ్మెల్యేలు మంత్రులు ఐఏఎస్‌లు అయినా లైంగిక అసమానతలను ఎదుర్కొంటూనే ఉన్నారు. ఒకప్పుడు మహిళలకు వ్యవసాయం, పరిశ్రమలు మాత్రమే ఉపాధి మార్గాలు.కానీ ఇప్పుడు ఎన్నో రంగాల్లో మహిళలు రాణిస్తున్నారు. అయినప్పటికీ మహిళల పట్ల సమాజంలో చిన్న చూపు పోవడం లేదు.ప్రతి రంగంలో మహిళల ప్రస్థానాన్ని, వారి స్థానాన్ని సమీక్షించాలి. లింగ సమానత్వం విషయంలో ఐక్యరాజ్యసమితి నిర్దేశించుకున్న లక్ష్యాలను ఎంత మేర మనం చేరుకోగలుగుతున్నామో ఆవలోకనం చేసుకోవాలి. మహిళలకు సమానత్వం, సమాన అవకాశాలు రావాలి. లింగ అంతరాలను తుంచితినే సమాజంలో సమానత్వం. శారీరకంగా మహిళలకు ఎన్నో ప్రతికూలతలు ఉన్నాయి.వాటన్నిటినీ అధిగమించి మహిళలు మందంజ వేస్తున్నారు. మహిళల ప్రతికూలతలను దృష్టిలో ఉంచుకొని విధానాల రూపకల్పన జరగాలి' అని మంత్రి సీతక్క తెలిపారు. 'ఆదిశలో ప్రజా ప్రభుత్వం ప్రయత్నాలు మొదలు పెట్టింది. మహిళా అనుకూలంగా అత్యుత్తమ విధానాన్ని రూపొందించేందుకు కమిటీని ఏర్పాటు చేస్తున్నాం. అనుభవజ్ఞులంతా సలహాలు సూచనలు చేస్తే, అనుగుణంగా నూతన విధానాన్ని రూపొందిస్తాం. లింగ సమానత్వాన్ని సాధించడంలో మహిళా సంఘాల పాత్ర గణనీయంగా ఉంది. మహిళా సంఘాలు మహిళలకు ఆర్థిక రక్షణతో పాటు సామాజిక భద్రత కల్పిస్తున్నాయి. ఈ ఏడాది అనుకున్న లక్ష్యాలకు మించి మహిళలకు వడ్డీ లేని రుణాలు అందించాం. రూ. 20వేల కోట్ల రుణాలు ఇవ్వాలని లక్ష్యం నిర్దేశించుకుంటే.. రూ.22 వేల కోట్ల వరకు రుణ సౌకర్యం కల్పించాం. మహిళా తన కాళ్ల మీద తాను నిలబడాలి, రాజకీయ రంగంతోపాటు అన్ని రంగాల్లో బలమైన శక్తిగా ఎదగాలి.రాజ్యాలు సొంతగా పాలన చేసేలా మహిళలు ఎదగాలి. మహిళలే అసలు సిసలు ఆర్థిక శాస్త్రవేత్తలు. పుస్తకాల ఆర్థిక శాస్త్రవేత్తలు ఎందరో ఉంటారు.. కానీ ఆచరణలో, కుటుంబ నిర్వహణలో మహిళలే అత్యున్నత ఆర్థికవేత్తలు. ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహంతో అతివలు అపూర్వ విజయాలు సాధిస్తున్నారు. మహిళా అభివృద్ధితోనే సమాజం ప్రగతి సాధిస్తుంది. వచ్చే మహిళా దినోత్సవం లోపు సామాజిక, రాజకీయ, ఆర్థిక రంగాల్లో రెండు మెట్లు ఎదిగేలా కృషిచేస్తాం" అని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

# నియోజకవర్గాలు ఒక్కటి కూడా తగ్గవు

కావాలనే ఇక్కడున్న రేవంత్ సర్కార్.. బీఆర్ఎస్, డీఎంకే పార్టీలు తప్పుడు ప్రచారాలు చేస్తున్నాయని పేర్కొన్నారు. ఏ రాష్ట్రంలో కూడా ఏ ఒక్క సీటును కూడా తగ్గించే ఆలోచన తమకు లేదని చెప్పారు. కొంతమంది దక్షిణ భారతంలో ఆల్ పార్టీ మీటింగ్ అంటూ హడావుడి చేస్తున్నారు.. జనాభా లెక్కల సేకరణ చేస్తూ నియోజకవర్గాల పునర్విభజన చేస్తామని తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బిజెఇప కార్యాలయంలో జరిగినకార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికలు రాబోతున్నాయి.. అన్ని స్థానాల్లో బీజేపీ పోటీ చేస్తుందని వెల్లడించారు. మహిళా రిజర్వేషన్ స్థానాల్లో ఒక్కటి కూడా వదిలిపెట్టవద్దు.. కుటుంబ రాజకీయాలు వద్దు.. ఇది మంచి సంప్రదాయం కాదని కిషన్ రెడ్డి సూచించారు. మహిళను శక్తిగా కొలిచే సంప్రదాయం ఒక్క భారత్‌లోనే ఉందని అన్నారు. ఇంటిని నడిపే మాతృమూర్తి మహిళ అని పొగిడారు. పార్టీలో ఎలాంటి బాధ్యతలు ఇచ్చిన అద్భుతంగా మహిళా మోర్చా నేతలు పని చేస్తున్నారని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా మహిళలు బాగా పని చేశారు.. దేశ సరిహద్దుల్లో రక్షణ విభాగంలో మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నారని అభిప్రాయపడ్డారు. ప్రపంచంలోనే అత్యధిక మహిళా పైలట్లు ఇండియాలో ఉన్నారు.. ముస్లిం మహిళల కోసం ట్రిపుల్ తలాక్ రద్దు చేసిన ప్రభుత్వం మోదీది అని కిషన్ రెడ్డి తెలిపారు. ప్రసూతి సెలవులు 26 వారాలకు పొడిగించిన ఘనత మోదీ సర్కార్‌ది అన్నారు. కొత్త పార్లమెంట్ భవనంలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ల బిల్లునే ఆమోదించారని పేర్కొన్నారు. మరోవైపు.. 2014-2019 తొలి తెలంగాణ ప్రభుత్వంలో మహిళా మంత్రి లేకుండా పాలన సాగిందని ఆరోపించారు. ఎక్కువ మంది మహిళలకు ప్రాధాన్యత ఇచ్చిన పార్టీ బీజేపీ అని కిషన్ రెడ్డి తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో కాలికి గ్జజె కట్టి మండుటెండల్లో మహిళలు పాల్గొన్నారు.. కాంగ్రెస్ కూడా బీఆర్ఎస్ లానే పాలన చేస్తోందని మండిపడ్డారు. ఫ్రీ బస్ ఇచ్చిన రేవంత్.. అందులో తిరుగుతూ మిగిలిన హామీలు అమలు చేసినట్లు ఫీల్ అవ్వమని మహిళలకు చెబుతున్నారన్నారు. తెలంగాణలో డబుల్ ఇంజిన్ సర్కారు రావాల్సిన అవసరం ఉంది.. ఎమ్మెల్సీ ఎన్నికల్లో 90 శాతం మహిళా టీచర్లు, గ్రాడ్యుయేట్లు బీజేపీకి ఓటు వేశారని తెలిపారు. మహిళలు పిడికిలి బిగించి రేవంత్ సర్కారును నిలదీయాలని కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

# ఆర్టీసీ ఉద్యోగులకు 2.5శాతం డిఎ

హైదరాబాద్:మార్చి7ప్రజావినికిడి:

తెలంగాణ రా ష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టిజిఎస్ఆర్టీసీ) ఉద్యోగులకు ప్రభుత్వం శుభవార్త ప్రకటించింది. ఆర్‌టిసి ఉద్యోగులకు 2.5 శాతం డిఏను చెల్లిస్తున్నట్లు రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ డిఎ ప్రకటనతో ప్రతి నెల ఆర్టీసీ సంస్థపై రూ.3.6 కోట్లు అదనపు భారం పడుతుందని తెలిపారు. మహాలక్ష్మి పథకం ప్రారంభించిన తరువాత ఇప్పటి వరకు 150 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారని తెలిపారు. దాదా పు రూ.5 వేల కోట్ల విలువైన ప్రయాణాన్ని మహిళలు ప్రయాణం చేసినట్లు మంత్రి వెల్లడించారు. మహాలక్ష్మి పథకం ప్రారంభం తర్వాత మహిళా ప్రయాణికుల సంఖ్య దాదాపు ప్రతి రోజూ 14 లక్షల మహిళలు అదనంగా ప్రయా ణం చేస్తున్నారని వెల్లడించారు. దీనివల్ల ఉద్యోగులపై పని ఒత్తి డి పెరిగి వారు నిరంతరం శ్రమిస్తున్నారని మం త్రి పొన్నం ప్రభాకర్ అభినందించారు. మహిళా ప్రయాణికులు అదనంగా పెరగడంతో ఆర్టీసీ బస్సులకు డిమాండ్ పెరిగిందని అన్నారు. మహి ళా సమైక్య సంఘాలతో బస్సులు కొనిపించి ఆర్టీసీలో అద్దె ప్రాతిపదికన ఆ బస్సులు నడిపించి తద్వారా మహిళలు ఆదాయాన్ని అర్జించాలనిభావించి తొలి విడతగా 150 బస్సులను ఆర్టీసికి అందజేస్తున్నట్లు తెలిపారు. దేశంలోనే ఏ రాష్ట్రంలో లేని విధంగా మొదటిసారి మహిళా సంఘాల చేత ఆర్టీసీ బస్సులు అద్దె ప్రాతిపదికన పెట్టీ బస్సులకు యజమానులను చేస్తూ మహిళా సాధికారత దిశగా తెలంగాణ ప్రభుత్వం విజయం సాధించిందని తెలిపారు. మహిళా దినోత్సవం సందర్భంగా ఇందిరా మహిళా శక్తి ద్వారా మొత్తం 600 బస్సులు మహిళా సమైక్య సంఘాల ద్వారా ఆర్టీసీతో అద్దె ప్రాతిపదికన ఒప్పందం జరగగా రేపు మొదటి దశలో 150 బస్సులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి సీతక్క, తాను లాంఛనంగా ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ పైలెట్ ప్రాజెక్టు పాత ఉమ్మడి జిల్లాలైన వరంగల్, ఖమ్మం, కరీంనగర్, మహబూబ్ నగర్ జిల్లాలను పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి మహిళా సంఘాలను భాగస్వామ్యం చేస్తున్నట్లు తెలిపారు.

# రాష్ట్రానికి రక్షణ కవచం బిఆర్ఎస్సే

హైదరాబాదమార్చి7ప్రజావినికిడి: బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ రజతోత్సవ వేడుకలపై పార్టీ అధినేత కేసీఆర్ అధ్యక్షతన సన్నాహక సమావేశం జరిగింది. ఏప్రిల్ 27న జరగబోయే బహిరంగ సభపై పార్టీ నేతలతో కేసీఆర్ సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా ఆవిర్భావ రజతోత్సవ వేడుకలపై పార్టీ నేతలకు కేసీఆర్ దిశానిర్దేశం చేశారు. హైదరాబాద్ : బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ రజతోత్సవ వేడుకలపై పార్టీ అధినేత కేసీఆర్ అధ్యక్షతన సన్నాహక సమావేశం జరిగింది. ఏప్రిల్ 27న జరగబోయే బహిరంగ సభపై పార్టీ నేతలతో కేసీఆర్ సుధీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా ఆవిర్భావ రజతోత్సవ వేడుకలపై పార్టీ నేతలకు కేసీఆర్ దిశానిర్దేశం చేశారు. ఎర్రవల్లిలోని కేసీఆర్ నివాసంలో జరిగిన ఈ సన్నాహక సమావేశానికి కేటీఆర్, హరీశ్‌రావు, మధుసూదనాచారి, శ్రీనివాస్ గౌడ్, నిరంజన్ రెడ్డి, కేఆర్ సురేశ్, బండా ప్రకాశ్, సబితా ఇంద్రారెడ్డి, కవిత, గంగుల కమలాకర్, తలసాని శ్రీనివాస్ యాదవ్, వినోద్ కుమార్, ఎర్రబెల్లి దయాకర్ రావు, లక్ష్మారెడ్డి, పద్మారావు గౌడ్, జగదీశ్ రెడ్డి, పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, దేశపతి శ్రీనివాస్, శేరి సుభాష్ రెడ్డితో పాటు పలువురు నేతలు పాల్గొన్నారు.

# బకాయిల కోసం పరేషాన్ వద్దు

గత ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన ఐదు వేల కోట్ల బిల్లులను పెండింగ్‌లో పెట్టిందని, వాటిని క్లియర్ చేసే క్రమంలో ఈ 14 నెలల కాలంలో కొంత బకాయిలు జమ అయ్యాయని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క వివరించారు.పాత, కొత్త పెండింగ్ బిల్లులు కలిపి రూ.10 వేల కోట్లను తమ ప్రభుత్వం క్లియర్ చేసిందని ఆయన తెలిపారు. మరో ఎనిమిది వేల కోట్ల బకాయిలు మిగిలి ఉన్నాయని ఆయన వివరించారు. వచ్చేనెల ఏప్రిల్ నుంచి ప్రాధాన్యత క్రమంలో ప్రతినెలా రూ.500 నుంచి రూ.600 కోట్ల వరకు ప్రభుత్వ ఉద్యోగుల పెండింగ్ బిల్లులను క్లియర్ చేస్తామని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క హామీనిచ్చారు. పది సంవత్సరాలు పరిపాలించిన వారి సమయంలో ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు నెలలో ఏ తేదీలో జీతాలు పడతాయో అర్థం కాని పరిస్థితి ఉండేదని, తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతినెలా క్రమం తప్పకుండా ఒకటో తేదీన జీతాలను చెల్లిస్తున్నామని ఆయన తెలిపారు.రాష్ట్రంలో దాదాపు 13 లక్షల మంది (ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు, కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్) సిబ్బంది ఉన్నారని ఆయన పేర్కొన్నారు. కేవలం రిటైర్‌మెంట్ బెనిఫిట్స్, మెడికల్ తదితర బిల్లును మాత్రమే పెండింగ్‌లో ఉన్నాయని ఆయన తెలిపారు. వాటిని కూడా సాధ్యమైనంత త్వరగా క్లియర్ చేస్తామన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల అర్థికేతర సమస్యలు పరిష్కరించడానికి వివిధ కేబినెట్ సభ్యులు ఉన్నారని ఆ సమస్యలు కూడా త్వరలో పరిష్కరించేందుకు ప్రయత్నిస్తామని ఆయన వివరించారు. తమది ఎంప్లాయ్ ఫ్రెండ్లీ ప్రభుత్వమని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, టిజిఓ రాష్ట్ర అధ్యక్షుడు ఏలూరి శ్రీనివాసరావు, టిఎన్జీఓ రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్, టిజిఓ నాయకులు శ్యాం, రాష్ట్ర ట్రెసా అధ్యక్షుడు వంగ రవీందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి కె గౌతమ్ కుమార్, ఉపాధ్యక్షుడు కె. నిరంజన్ రావు, రాష్ట్ర ప్రభుత్వ నాన్ గెజిటెడ్, గెజిటెడ్, వివిధ ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘాలు, మున్సిపల్, వైద్య ఉద్యోగ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# గుజరాత్‌లో నేడు అంతర్జాతీయ మహిళాదినోత్సవం

(మొదటి పేజీ తరువాయి)

ఆ రాష్ట్ర మంత్రి హర్ష్ సంఘవి తెలిపారు. హెలిప్యాడ్ నుంచి వేదిక వరకూ ప్రధాని మోదీ భద్రతా ఏర్పాట్లను మహిళా పోలీసులు మాత్రమే నిర్వహిస్తారని వెల్లడించారు. ప్రధాని పాల్గొనే కార్యక్రమానికి కేవలం మహిళా పోలీసులే పహరా కాయడం దేశ చరిత్రలో ఇదే తొలిసారి కావడం విశేషం. ఇక ఈ కార్యక్రమానికి భద్రత కల్పించేవారిలో ఐపీఎస్ అధికారుల నుంచి కానిస్టేబుళ్ల వరకూ 2,300 మందికి పైగా మహిళా పోలీసులు ఉంటారని మంత్రి తెలిపారు. అందులో 2,100 మందికిపైగా కానిస్టేబుళ్లు, 187 మంది ఎస్సైలు, 61 మంది పోలీస్ ఇన్‌స్పెక్టర్లు, 16 మంది డీఎస్పీలు, ఐదుగురు ఎస్పీలు, ఒక ఐజీ, ఒక అదనపు డీజీపీ ఉంటారని మంత్రి వివరించారు. సీనియర్ మహిళా ఐపీఎస్ అధికారిణి, హోంశాఖ కార్యదర్శి అయిన నిపుణా తోరావణే భద్రతా ఏర్పాట్లు పర్యవేక్షించనున్నట్లు ఆయన వెల్లడించారు. ఇదో అరుదైన రికార్డు కానుందని కూడా పేర్కొన్నారు.

# డీలిమిటేషన్ పై రాజుకుంటున్న నిప్పు

(మొదటి పేజీ తరువాయి)

ససేమిరా అంటున్నారు. తమిళనాడులో కొత్త జంటలు వీలైనంత త్వరగా పిల్లలు కనాలని ఆయన పిలుపునిచ్చారు. తద్వారా తమిళనాడు జనాభా పెరిగితే, డీలిమిటేషన్ లో లబ్ధి కలుగుతుందన్నది స్టాలిన్ ఆలోచన. ఈ క్రమంలో తాజాగా కీలక పరిణామం చోటుచేసుకుంది. డీలిమిటేషన్ అంశంపై ఏడు రాష్ట్రాల ముఖ్యమంత్రులకు సీఎం స్టాలిన్ లేఖ రాశారు. పార్లమెంటు నియోజకవర్గాల పునర్ విభజనకు వ్యతిరేకంగా తమతో కలిసి పోరాడాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, కేరళ, ఒడిశా, పశ్చిమ బెంగాల్, పంజాబ్ రాష్ట్రాలకు లేఖ రాశారు. మార్చి 22న చెన్నైలో జరిగే సంయుక్త కార్యాచరణ సమావేశానికి ఆయా రాష్ట్రాల సీఎంలను ఆహ్వానించారు. ఈ జాయింట్ యాక్షన్ సమావేశానికి రావాలంటూ ఏడు రాష్ట్రాల విపక్ష నేతలకు కూడా స్టాలిన్ ఆహ్వానం పలికారు. స్టాలిన్ నుంచి ఆహ్వానం అందుకున్న పార్టీల్లో వైసీపీ, బీఆర్ఎస్ కూడా ఉన్నాయి. కేవలం రాజకీయ సంస్థలుగా కాకుండా... ప్రజల భవిష్యత్ రక్షకులుగా ఐక్యంగా నిలబడదామని పిలుపునిచ్చారు. డీలిమిటేషన్ అనేది సమాఖ్య వాదంపై కేంద్రం చేస్తున్న దాడి అని స్టాలిన్ స్పష్టం చేశారు. గతంలో ఎంతో కష్టపడి జనాభా నియంత్రణ చేపట్టిన రాష్ట్రాలకు పార్లమెంటులో హక్కులు లేకుండా చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజాస్వామ్యానికి జరుగుతున్న ఈ అన్యాయాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించవద్దని స్పష్టం చేశారు.

# రాష్ట్ర సచివాలయంలో కాంట్రాక్టర్ల మెరుపు ధర్నా

హైదరాబాద్:మార్చి7ప్రజావినికిడి:



రాష్ట్ర సచివాలయంలో శుక్రవారం కాంట్రాక్టర్లు మెరుపు ధర్నా చేపట్టారు. బిల్లులు రావడం లేదంటూ ఆర్థిక శాఖ మంత్రి, డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క చాంబర్ ఎదుట కాంట్రాక్టర్‌లు ఆందోళనకు దిగారు. వివిధ జిల్లాల నుంచి వచ్చిన కాంట్రాక్టర్లు ఆర్థిక శాఖ మంత్రి భట్టి కలిసేందుకు వచ్చారు. అయితే ఎస్పీఎఫ్ సెక్యూరిటీ సిబ్బంది ఆపడంతో కాంట్రాక్టర్లు ఆందోళనకు దిగారు. దీంతో కాంట్రాక్టర్లు నిరసన విరమించేలా పోలీసులు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. మూడు సంవత్సరాలకు పైగా బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని కాంట్రాక్టర్లు ఆరోపించారు. ఈ పెండింగ్ బిల్లులు క్లియర్ కావాలంటే కనీసం 20 శాతం కమీషన్ అధికారులు అడుగుతున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే, కాంట్రాక్టర్లు ఆందోళన చేస్తుండడంతో భట్టి విక్రమార్క వాళ్లను కలవకుండా బయటకు వెళ్లిపోయినట్టుగా తెలిసింది.

# నాకు మీలా మాట్లాడడానికి సంస్కారం అడ్డొస్తుంది..!

- మాట్లాడే మాటలు.. చేష్టలు ప్రజలు మెచ్చాలి..
- నేను చేసిందే చెప్పలేదు.. ఇతరులు చేసింది ఎలా చెబుతాను..?
- లక్ష్మీదేవి పల్లి నిర్మాణంపై చిత్తశుద్ధి ఉంది కాబట్టే రూ. 5646.20 కోట్లు మంజూరు..
- ప్రభుత్వం మారింది కాబట్టే పనులు చేపట్టలేకపోయాం..
- చటాన్ పల్లి ఆర్ఓబి నిర్మాణంలో ఎవరి స్వార్థం ఉందో తెలీదా..?
- పాలిటెక్నిక్ కళాశాల,ఐటిఐ ఎవరు మంజూరు చేశారో తెలీదా..?
- మేము చేయని పనులు మీరు చేస్తే నాకు సంతోషమే..
- షాద్ నగర్ మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే "వై అంజయ్య యాదవ్" స్పష్టీకరణ..



ప్రజావినికిడి,(షాద్ నగర్):
గత పది ఏళ్లలో ఎన్నో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాము.. మేము పరిస్థితుల ప్రభావం వల్ల కొన్ని చేయలేని పనులు, మిగిలిపోయిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను మీరు చేసి పేరు తెచ్చుకుంటే నాకు సంతోషమేనని, ప్రజలకు ఏ ఇబ్బంది రాకుండా చూస్తే చాలని షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ స్పష్టం చేశారు. శుక్రవారం షాద్ నగర్ బీఆర్ఎస్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్,పార్టీ శ్రేణులతో కలిసి మాట్లాడారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతున్న మాటలు చూస్తుంటే వారి మాటలకు చేష్టలకు బాధ కలుగుతుందని అన్నారు.అలాంటి మాటలు తను మాట్లాడాలంటే తనకు సంస్కారం అడ్డు వస్తుందని ఇటీవల నిర్వహించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మీడియా సమావేశాన్ని ఉద్దేశించి ఆయన ఈ విధంగా స్పందించారు. తను ఎమ్మెల్యేగా పనిచేసినప్పుడు అభివృద్ధి చేసిన పనులే సరిగ్గా చెప్పుకోలేదని ఇతరులు చేసే పనులు, లేని పనుల గురించి తాను ఏనాడు చెప్పనని అన్నారు. మాట్లాడే విధానంలో మార్పు రావాల్సిన అవసరం ఉందన్నారు. గత 65 ఏళ్ల పాలనలో ఏ ప్రభుత్వం హయాంలో ఎన్ని పనులు జరిగాయో తెలుస్తుందని అన్నారు. బిటి రోడ్డు సిసి రోడ్డు సబ్ స్టేషన్లు ఇంకా ఇతర అభివృద్ధి కార్యక్రమాల గురించి అన్ని వివరాలు ఉంటాయని వివరించారు. అభివృద్ధి పనులను కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేపడుతుంటే తాను ఏనాడు విమర్శించలేదని వారు అభివృద్ధి పనులు చేస్తే తనకు సంతోషంగా ఉంటుందని అన్నారు. ప్రజలకు ఉపయోగపడే పనులు ఎవరు చేసిన అది ఆమోదయోగ్యమేనని అంజయ్య అన్నారు. అసలు ఎత్తైన ప్రదేశం షాద్ నగర్ నియోజకవర్గానికి లక్ష్మీదేవి పల్లి ద్వారా నీళ్లు అందించాలన్న ఆలోచన కెసిఆర్ దేనని అంజయ్య అన్నారు. అలాంటి మంచి పని చేపట్టేందుకు కొంత కాలయాపన జరిగినప్పటికీ, 2023వ సంవత్సరం మే నెల 1వ తేదీ నాడు ఆనాటి కెసిఆర్ ప్రభుత్వం మొత్తం 5646 కోట్ల 20 లక్షలు కేటాయించడం జరిగిందని జీఓ ప్రతిని చూపించారు.గత ప్రభుత్వం జారీ చేసిన జీవోలను కాగితాలతో పోల్చుతున్న కాంగ్రెస్ నాయకులు వీలైతే అలాంటి జీవోలు తీసుకొచ్చి చూపించాలని చెప్పారు. జీవోలు ఊరికే రావని అన్నారు. పాలమూరు ఎత్తిపోతల పథకంలో ఐదు లిఫ్టులను ఉదండాపూర్ వరకు పూర్తిచేసిన గత ప్రభుత్వం లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ నిర్మాణం కోసం కృత నిశ్చయంతో ఉందని కాకపోతే గత ఎన్నికల్లో ప్రభుత్వం పడిపోయాక ఆ పనులు చేపట్టలేకపోయామని అంజయ్య అన్నారు. తాము చేయలేని పని ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ చేసి చూపిస్తే సంతోషమని గతంలో భట్టి విక్రమార్క మరెందరో లక్ష్మీదేవి పల్లి ప్రాంతాన్ని సందర్శించారని వారు ప్రాజెక్టు పనులు చేపట్టాలని సూచించారు.తను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడే పాలిటెక్నిక్ కళాశాల మంజూరు మే 18న 2023లో మంజూరు చేయడం జరిగిందన్నారు.దీనికి 16 కోట్ల 49 లక్షల రూపాయలు ప్రభుత్వం కేటాయించిందని గుర్తు చేశారు.అదేవిధంగా ఐటిఐ కళాశాల కోసం 6.20 కోట్లు మంజూరు చేయించామని గుర్తు చేశారు.అయితే భూమికి సంబంధించిన పనులు సర్వే జరిగే క్రమంలో తమ ప్రభుత్వం లేనందున ఆ పనులు అక్కడుతోనే ఆగిపోయాయని పేర్కొన్నారు.ఇక



పట్టణంలో చటాన్ పల్లి ఆర్ఓబి రైల్వే బ్రిడ్జి వ్యవహారం వెనుక స్వార్థ ప్రయోజనాలు ఉన్నాయని కొందరు ఆరోపిస్తున్నారని తన స్వార్థ ప్రయోజనాలు అందులో ఏమున్నాయో చెప్పాలని అంజయ్య పేర్కొన్నారు.ఎంతో కష్టపడి ఆర్ఓబి బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభిస్తే దాన్ని డిజైన్ బాగోలేదన్న ఉద్దేశంతో పనులు పెండింగ్లో పెట్టి ఇప్పుడు పూర్తిగా ప్రజలకు ఇబ్బందులు సృష్టించాలని అంజన్న ఆవేదన వ్యక్తం చేశారు.

### అవకాశం వచ్చింది చేసుకోండి..

ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అవకాశం కల్పించాలని మంచి పనులు చేసి ప్రజల మెప్పు పొందాలని అంజయ్య అధికార పార్టీకి సూచించారు.తను ప్రతిపక్ష హోదాలు ప్రజా సమస్యలను లేదా ఇతర సమస్యలపై మంచి సూచనలు సలహాలు ప్రతిపక్ష హోదాలో పోరాటాలు నిర్మించడానికి ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నానని చెప్పారు. వాస్తవాలు చెబితే తనకు ఎలాంటి అభ్యంతరం లేదని అబద్ధాలు చెప్పడం నిందలు వేయడం సరికాదని,ఒకవేళ తాను అలాంటి పనులు చేస్తే ఇప్పటికే మీడియా,వాట్సాప్ లలో తనపై పెద్ద ప్రచారమే జరిగేదని అన్నారు.ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఆయన ఆకాంక్షించారు. ప్రస్తుతం ఎక్కడ చూసినా కరెంటు సమస్య కనిపిస్తుందని రైతుల మోటార్లు కాలిపోతున్నాయని వాటిని ఒకసారి పరిశీలించాలని చెప్పారు.భూగర్భ జలాలు తగ్గిపోతున్నాయని, సత్యమే చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.తమ ప్రభుత్వం ఉన్నప్పుడు మిషన్ భగీరథ,మిషన్ కాకతీయ లాంటి అనేక కార్యక్రమాలతో ప్రజలకు ఇబ్బందులు లేకుండా చేశామని అన్నారు.ప్రజా సమస్యలను లేవనెత్తడం తమ బాధ్యతగా భావిస్తున్నామని అంజయ్య అన్నారు. మీడియా కూడా వాస్తవాలను ప్రజల దృష్టికి తీసుకురావాలని ఎవరైనా అబద్ధాలు ప్రచారం చేస్తే దానిపై స్పష్టత తీసుకొని వాస్తవాలను ప్రజలకు చెప్పాలని అన్నారు.

### మీడియాతో కలిసి ప్రాజెక్టులను పరిశీలిద్దాం..

షాద్ నగర్ మీడియాతో కలిసి గత ప్రభుత్వ హయాంలో జరిగిన కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ పనులు పరిశీలిద్దామని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ విలేకరుల సమావేశంలో అన్నారు.లక్ష్మీదేవి పల్లి కన్నా ముందు 5 లిఫ్టులు ఏర్పాటుచేసిన తీరును విలేకరుల బృందంతో కలిసి పరిశీలిద్దామని ఈ సందర్భంగా అంజయ్య తెలిపారు.సమయం ఎప్పుడు చెప్పిన సరే తను సిద్ధంగా ఉంటానని మీడియా మిత్రులు ఎప్పుడు సిద్ధంగా ఉన్నా తాను కూడా వారితో కలిసి పనులను పరిశీలిద్దామని అన్నారు.

## నవ్వుల పాలు కావొద్దు

### - వంకాయల నారాయణరెడ్డి

పరిపాలన విషయంలో అధికార పార్టీ నాయకులు మాట్లాడి తీరు భాష చూస్తుంటే ప్రజల్లో నవ్వుల పాలు అవుతారని అలా నవ్వులపాలు కావద్దని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వంకాయల నారాయణరెడ్డి హితవు పలికారు. అడ్డగోలుగా మాట్లాడుతూ ప్రజల్లో పతనం కావద్దని అన్నారు.మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రభుత్వాలు వస్తూపోతూ ఉంటాయని మార్పు సహజమని అభివృద్ధి పనులు ఎవరు చేసిన ఎవరు ఆపిన అవి ప్రజల కోసమే అని భావించి వాటిని మొదలుపెట్టాలని,ఈ విషయాల్లో పంతాలు పట్టింపులు అనవసరమని ప్రజలను దృష్టిలో పెట్టుకోవాల్సిన అవసరం ఉంటుందని నారాయణరెడ్డి అన్నారు. అధికారం ఉంటుంది పోతుంది అని మాట్లాడే పద్ధతి భాష సరిగా ఉండాలన్నారు. వ్యక్తిగత దూషణలు మంచివి కావని అన్నారు.ఈ విలేకరుల సమావేశంలో మాజీ చైర్మన్ రాజ వరప్రసాద్,జడ్పీ మాజీ వైస్ చైర్మన్ ఈట గణేష్,మాజీ మున్సిపల్ చైర్మన్ నరేందర్,మాజీ వైస్ చైర్మన్ నటరాజ్,మన్నె నారాయణ,లక్ష్మణ్ నాయక్,శ్రీధర్ రెడ్డి, పట్వారి శ్రావణ్, చేగుర్ విటల్, పెంటనోళ్ల యాదగిరి,చీపిరి రవి యాదవ్,కానుగు అనంతయ్య,భీష్మ రామకృష్ణ, జూపల్లి శంకర్,బచ్చలి నరసింహ, సత్యనారాయణ, మురళీధర్ రెడ్డి, జమాల్, లక్ష్మీనారాయణ,శీలం శ్రీకాంత్,గుండు అశోక్ ముదిరాజ్,రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు బలిజగూడ గ్రామంలో శ్రీ వీరభద్ర స్వామి కళ్యాణ మహోత్సవం



ప్రజావినికిడి,(అబ్దుల్లాపూర్మెట్): మండలం బలిజగూడ గ్రామంలో అంగరంగ వైభవంగా శనివారం సాయంత్రం 6 గంటలకు వీరభద్ర స్వామి కళ్యాణ మహోత్సవం వానికి చుట్టుపక్కల ప్రజలు తరలిరావాలని ఏడవ తారీఖు నుండి అభిషేకాలు 8వ తారీకు సాయంత్రం 6 గంటలకి కళ్యాణ మహోత్సవం జరుగుతుందని తెల్లవారి అగ్ని గుండాలు రథోత్సవం ఘనంగా నిర్వహిస్తున్నామని రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్మెట్ మండల ప్రజలందరూ ఈ కళ్యాణ ఉత్సవంలో పాల్గొనాలని భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా కళ్యాణ మహోత్సవ సందర్భంగా మధ్యాహ్నం 1గంటల నుంచి అన్నదాన కార్యక్రమం రాత్రి మూడు గంటల వరకు కొనసాగుతుందని దేవాలయ కమిటీ సభ్యులు తెలిపారు బలిజగూడ వీరభద్ర స్వామి ఆశీస్సులు తీసుకొని ప్రజలందరూ కుటుంబ సభ్యులతో సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బలిజగూడ బుర్ర వీరస్వామి గౌడ్,మాజీ ఉపసర్పంచ్ ఉప్పు సురేష్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉప్పు వెంకటేష్,గ్రామ మాజీ సర్పంచ్ బుర్ర జ్ఞానేశ్వర్ గౌడ్,ఉప్పు లక్ష్మీనారాయణ మాజీ ఉపసర్పంచ్,ఉప్పు నవీన్ మహాలక్ష్మి రియల్ ఎస్టేట్, తంగడుపల్లి వెంకటేష్,ఉప్పురమేష్,మేడి దశరథ,బండారి వీరేశం,ఉప్పు జ్ఞానేశ్వర్,ఉప్పు రజనీకాంత్.తదితరులు పాల్గొన్నారు

## ముస్లిం సోదరుల అతి పవిత్ర మాసం రంజాన్ మాసం..

### రంజాన్ ఉపవాస దీక్షల సందర్భంగా ఇఫ్తార్..
### ఫరూక్ నగర్ మండలం మొగిలిగిద్ద గ్రామంలో ఇఫ్తార్ విందు..
### ఇఫ్తార్ విందును ఏర్పాటు చేసిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి..





ప్రజావినికిడి,(షాద్ నగర్):
ముస్లిం సోదరుల సాంప్రదాయ పండుగలలో అతి ముఖ్యమైన అతి పెద్దదైన పండుగ రంజాన్ పండుగ.రంజాన్ పండుగ సందర్భాన్ని పురస్కరించుకుని ముస్లింలందరూ 30 రోజుల పాటు ఉపవాసాలు పాటిస్తారు.ఉపవాస దీక్షలో ఉన్నవారికి దీక్ష అనంతరము ఇఫ్తార్ విందు ఏర్పాటు చేస్తే ఎంతో కొంత పుణ్యం కలుగుతుందని చాలామంది భావిస్తుంటారు.అలాగే శుక్రవారం రోజు ఫరూక్ నగర్ మండలంలోని మొగిలిగిద్ద గ్రామంలో ముస్లిం సోదరులకు ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి ఉపవాస దీక్ష అనంతరం ఇఫ్తార్ విందును ఏర్పాటు చేసిన ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొని ఈరోజటి ఉపవాస దీక్షను ముస్లిం సోదరులతో పూర్తి కావించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ,ముస్లిం సోదరులు అతి పవిత్రంగా భావించే రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో వారితోపాటు ఇఫ్తార్ విందులో పాల్గొనడం పుణ్య కార్యమేనని, ఉపవాస దీక్షలో ఉన్నవారికి ఇఫ్తార్ విందు ఇవ్వడం భగవత్ కార్యంలో ఒక చిన్న భాగమేనని, ముస్లిం సోదరులందరూ 30 రోజుల పాటు ఉపవాస దీక్షలు చేసిన అనంతరం రంజాన్ పండుగను శుభప్రదంగా చేసుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకులు పర్వేజ్,కొదుర్గు జడ్పీ టిసి తనయుడు రామక్రిష్ణ,మొగిల్లిగిద్ద మాజీ ఎంపిటిసి రాదాక్రిష్ణ,గుట్ట రాజు,విలేజ్ ప్రెసిడెంట్ బాల్ రాజ్,అన్వారీ రాజు,మైపాషా,అబ్దుల్ గఫార్,మహబూబ్ ఫషా,అబ్దుల్ రజాక్,కుమార్,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## మౌలిక వసతుల కల్పనతోనే సమగ్రాభివృద్ధి

### : బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్..



ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):
126 – జగద్గిరిగుట్ట డివిజన్ షిరిడి హిల్స్ – ఏ కాలనీలో 20 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్డు పనులకు బిఆర్ఎస్ పార్టీ విప్,ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ,మౌలిక వసతుల కల్పనతోనే సమాగ్రాభివృద్ధి సాధ్యమని, కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలలో మాలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నానన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జగన్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, జగద్గిరిగుట్ట శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్,వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎత్తరి మారయ్య,సీనియర్ నాయకులు బాబు గౌడ్,పాపి రెడ్డి, మల్లేష్ గౌడ్,జైహింద్, మజ్జి శ్రీనివాస్,విఠల్ ముదిరాజ్,ముంతాజ్, అజం,నాని,నాగరాజు గౌడ్,మహేందర్, జయకృష్ణ,షిర్డి హిల్స్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు శశిధర్ ముదిరాజ్,కాలనీ వాసులు బాబు గౌడ్, విఠల్ రెడ్డి, సత్యనారాయణ, నరసింహారెడ్డి, యాదిరెడ్డి, జి.నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీసిద్ధి వినాయక టాలెంట్ స్కూల్ లో సైన్స్ ఫెయిర్

### కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి..కార్పొరేటర్ చింతల అరుణ..



ప్రజావినికిడి,(నాగోల్):
శుక్రవారం రోజు నాగోల్ డివిజన్ పరిధిలోని సౌత్ అండ్ పార్క్ నందు ఉన్న శ్రీ సిద్ధి వినాయక టాలెంట్ స్కూల్ నందు నిర్వహించిన సైన్స్ ఫెయిర్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులు తమ శాస్త్రీయ ప్రాజెక్టులను ప్రదర్శించే కార్యక్రమం.ఇది పాఠశాలలలో నిర్వహిస్తారు.సైన్స్ ఫెయిర్లు తరగతి గది,పాఠశాల– వ్యాప్తంగా, ప్రాంతీయ, రాష్ట్ర,అంతర్జాతీయ స్థాయిలలో జరుగుతాయిని తెలిపారు.సైన్స్ ఫెయిర్ల ప్రయోజనాల్లో భాగంగా విద్యార్థులలో శాస్త్రీయ భావనలను పెంచడం,వాస్తవ ప్రపంచంలో శాస్త్రీయ భావనలను అన్వయించే సామర్థ్యాన్ని పెంచడం,విద్యార్థుల్లో ప్రేరణ కల్పించడం,తల్లిదండ్రులు తమ పిల్లల ప్రగతిని తెలుసుకోవడం జరుగుతుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్, మాన్సూరాబాద్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి,సీనియర్ నాయకులు ఆనంతుల రాజిరెడ్డి,చిరంజీవి,చెరుకు ప్రశాంత్ గౌడ్,స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీమతి.సువార్చన,కరస్పాండెంట్ స్కూల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# రాత్రి పూట తాళాలు వేసిన ఇల్లులే టార్గెట్.

## బంగారు వస్తువులు లను దొంగతనం చేయు నేరస్తులను అరెస్ట్ చేసిన షాద్ నగర్ పోలీసులు..




ప్రజావినికిడి,(షాద్ నగర్):
రాత్రిపూట తాళాలు వేసిన ఇట్లనే టార్గెట్ చేస్తూ విలువైన బంగారు వస్తువులను దొంగతనం చేయు నేరస్తులను అరెస్టు చేసినట్టు షాద్ నగర్ పోలీసులు తెలిపారు. షాద్నగర్ ప్రశాంత్ నగర్ కాలనీలో నివాసం ఉంటున్న శానముని నరసింహులు ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం ఫిబ్రవరి 20వ తేదీన సమయం 5 గంటలకు ఫిర్యాదారుడు తన సొంత తమ్ముడు వివాహము ఉన్నందున తన సొంత గ్రామము ఐన అంతారం, నందిగామ మండలము కి వాళ్ళు ఉంటున్న ఇల్లు కి తాళము వేసి కుటుంబం తో సహా వెళ్ళినారని అయితే ఫిబ్రవరి 26వ తేదీ నాడు నాడు ఉదయం 8 గంటల సమయం లో అదే కాలనీ లో ఉండే విష్ణు మూర్తి అనే వ్యక్తి ఫిర్యాదారుని కి ఫోన్ చేసి ఫిర్యాదారుని యొక్క ఇల్లు డోర్ లు తెరిచి ఉన్నాయి అని చెప్పగా ఫిర్యాదుదారుడు వెంటనే వచ్చి చూడగా మెయిన్ డోర్ తాళము విర్రగొట్టబడి ఉన్నది మరియు లోపలికి వెళ్ళి చూడగా బీరువా యొక్క తాళము విర్రగొట్టబడి ఉండి బీరువా లో ఉన్నబంగారు వస్తువులు 1) బంగారు పూస్తేల తాడు-3 తులము, 2) బంగారు చైన్ ఒక తులము 3) రెండు చేతి ఉంగరాలు కలిపి ఒక తులము అలాగే కొంత నగదు కంపడటం లేదు అని ఫిర్యాదారుడు షాద్ నగర్ పోలీసు స్టేషన్ కి వచ్చి ఫిబ్రవరి 26వ తేదీ నాడే ఫిర్యాదు చేయగా ఇట్టి విషయం లో కేసు నమోదు చేయడం జరిగింది. కేసు దర్యాప్తు లో బాగంగా మార్చి 5వ తేదీ నాడు నాడు ఇట్టి కేసును షాద్ నగర్ పోలీసు వారు సాంకేతిక సాక్ష్యం ఆదారంగా కేసును ఛేదించి నిందితులు అయిన ప్రదీప్ సూర్యవంశీ అలాగే అమిత్ చౌహాన్ లను అరెస్టు చేసి విచారించగా నిందితులు రాత్రిపూట తాళాలు వేసిన ఇండ్లను చూసి చుట్టుపక్కల ఎవరు లేనిది చూసి అట్టి ఇండ్ల యొక్క తాళము లను విర్రగొట్టి ఇండ్ల లలో నుండి విలువైన వస్తువులు దొంగలించుకొని పారిపోతాము అని ఒప్పుకునారు. నిందితుని వద్ద నుండి షాద్ నగర్ పోలీసులు షాద్ నగర్ కేసు కు సంబంధించిన గోల్డ్ రెండు నల్లపూసల దండ,ఒక జత 1 గ్రాము గోల్డ్ గాజులు, ఒక 1 గ్రాము గోల్డ్ ఉంగరము,ఒక 1 గ్రాము గోల్డ్ చైన్, కొన్ని చిల్లర పైసలు,వెండి మూత నిందితుల వద్ద నుండి స్వాదీనపర్చుకొని నిందితుని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించనైనది. ఈ కేసు లక్ష్య చేదనలో శంషాబాద్ డీసీపీ రాజేశ్,అడిషనల్ డీసీపీ రామ్ కుమార్, సైబరాబాద్ క్రైమ్స్ డీసీపీ శ్రీ నరసింహ గౌడ్ ఐపీఎస్,అలాగే షాద్ నగర్ ఏసీపీ సిహెచ్. రంగస్వామి పర్యవేక్షణలో,శ్రీ కె విజయ్ కుమార్, ఇన్. స్పెక్టర్,ఎస్ వెంకటేశ్వర్లు డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ ల ఆధ్వర్యంలో కేసు విచారణాదికారి,క్రైం డిప్యూటీ సబ్ ఇన్స్పెక్టర్ జి శివ రెడ్డి మరియు నేర విభాగం కానిస్టేబుల్ లైన మోహన్,కర్ణాకర్, జాకీర్,రాజు మరియు రఫీ కేసు ను ఛేదించడం లో కీలక పాత్రపోషి%శీ%చినారు. మరియు వారికి తగిన రివార్డ్ లను పై అదికారుల ద్వారా ఇప్పించడం జరుగుతుందని తెలిపారు.

**నేరము చేయు విధానము:**
ఇట్టి నేరాలకు పాల్పడిన నేరస్తులు రాతిరి పుట తాళాలు వేసిన ఇండ్లను చూసి చుట్టుపక్కల ఎవరు లేనిది చూసి అట్టి ఇండ్ల యొక్క తాళము లను విర్రగొట్టి ఇండ్ల లలో నుండి విలువైన వస్తువులు దొంగలించుకొని పారిపోతారు.

**నిందితుల వద్ద నుండి స్వాదీనపర్చుకున్న వస్తువులు:**
1) 1 గ్రాము గోల్డ్ రెండు నల్లపూసల దండ
2) ఒక జత 1 గ్రాము గోల్డ్ గాజులు
3 ఒక 1 గ్రాము గోల్డ్ ఉంగరము.
4) ఒక 1 గ్రాము గోల్డ్ చైన్
5) కొన్ని చిల్లర పైసలు
6) వెండి మూత

**నిందితుల వివరములు** :
A1- ప్రదీప్ సూర్య వంశీ S/o పురుషోత్తం సూర్య వంశీ,Age: 25 yrs,కులం: చౌదరి,Occ: లేబర్, R/o ఉదియా మొహోల్ల,బాబు జగ్జీవన్ రామ్ వార్డ్ నం :19,NGK మూర్వరా గ్రామం మరియు మండలం, కథని జిల్లా, మధ్యప్రదేశ్ రాష్ట్రం, ప్రస్తుత నివాసం శ్రీనగర్ కాలనీ,టిఆర్ఎస్ పార్టీ ఆఫీసు ప్రక్కన, చట్టాలపల్లి గేట్ వద్ద షాద్నగర్ టౌన్.
A2- అమిత్ చౌహన్ S/o ప్రమోద్ చౌహాన్ , వయస్సు : 24 yrs,, కులం: చోహన్,వృత్తి : లేబర్,R/o 8 ఈడబ్ల్యూఎస్,ఎన్ కె జె కాలనీ,కత్ని జిల్లా మధ్యప్రదేశ్ రాష్ట్రం .
ప్రస్తుత నివాసం శ్రీనగర్ కాలనీ ,

# శ్రీ కాకతీయ టాలెంట్ స్కూల్లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం..

**ముఖ్యఅతిథిగా హాజరైన కేశంపేట మాజీ జెడ్పిటిసి శ్రీమతి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి..**
**గృహిణి టు వ్యోమగామి మహిళలకు ఏదైనా సాధ్యమే..!!**








ప్రజావినికిడి,(షాద్ నగర్):
శుక్రవారం రోజు షాద్ నగర్ లోని శ్రీ కాకతీయ టాలెంట్ స్కూల్లో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న కేశంపేట మాజీ జెడ్పిటిసి శ్రీమతి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి. ఈ కార్యక్రమంలో విశాల మాట్లాడుతూ, మహిళలు తలుచుకుంటే ఏదైనా సాధ్యమని,వారు గృహిణి నుంచి అంతరిక్షంలో వ్యోమగామి వరకు ఏ బాధ్యతను అయినా విజయవంతంగా నిర్వహించగల సత్తా వారి దగ్గర ఉన్నదని, వారు తలుచుకుంటే సాధ్యం కానిది ఏమీ లేదని అందరూ మహిళలు గుర్తించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ స్వాతి రెడ్డి, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు ఎంతో లబ్ధి

## :ఎమ్మెల్సీదయానంద్ గుప్త..



ప్రజావినికిడి,(క్రొత్తపేట): రక్త క్యాన్సర్ చికిత్స కోసం భవానీ నగర్ నివాసి బచ్చు రాజుకు ?3 లక్షల ముఖ్యమంత్రి సహాయ నిధి మంజూరు. మంజూరు పత్రాన్ని ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ గుప్తా అలాగే శరత్ చంద్ర బొగ్గారపు అందజేశారు.

## మహిళలకు సమాన హక్కులు కల్పించడంలో

# మోదీ ప్రభుత్వం విఫలం

**- భారత జాతీయ మహిళా సమాఖ్య జాతీయ ఉపాధ్యక్షులు డా. కె.రజిని**








ప్రజావినికిడి,(ఎల్బీనగర్):దేశంలో మహిళలకు సమాన హక్కులు కల్పించడంలో మోదీ ప్రభుత్వం విఫలమైందని భారత జాతీయ మహిళా సమాఖ్య జాతీయ ఉపాధ్యక్షులు డా. కె. రజిని ఆరోపించారు. మహిళలకు 33% రిజర్వేషన్లను బిల్లును లోక్ సభ, రాజ్య సభ, రాష్ట్రపతి ఆమోదించిన తరువాత కూడా కేంద్ర బీజేపీ ప్రభుత్వం డీలిమిటేషన్ అలాగే జనగణన తరువాత అమలు చేస్తామని హామీ ఇచ్చి నేడు బుట్ట దాఖలు చేయడం దుర్మార్గమన్నారు. హైదరాబాద్, హిమాయత్ నగర్, అమృత ఎస్టేట్స్, మహిళా సమాఖ్య రాష్ట్ర కార్యాలయం వద్ద భారత జాతీయ మహిళా సమాఖ్య తెలంగాణ రాష్ట్ర సమితి అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించింది డా. కె. రజిని ముఖ్యఅతిథిగా పాల్గొని ట్మహిళా సమాఖ్య పతాకాన్ని ఎగురవేసి మాట్లాడుతూ,కేంద్ర బిజెపి-ఆర్ఎస్ఎస్ ప్రభుత్వం హింస, భయం,ఆకలి, నిరుద్యోగం వంటి సృష్టించడం తప్ప దేశానికి చేసిందేమీలేదన్నారు. ఆహార భద్రతకు భయంకరమైన ముప్పు,పెరుగుతున్న నిరుద్యోగం, వెన్నుపోటు పొడిచే ధరల పెరుగుదల, పెరుగుతున్న మత అలాగే కుల దాడులు,మహిళలు మరియు బాలికలపై హింస తో దేశ ప్రజలు ఆందోళన చెందుతున్నారని తెలిపారు. వివిధ రంగాలలో మహిళలపై కొనసాగుతున్న దాడులను ఎదుర్కోవడానికి ప్రజాస్వామ్య మహిళా సంఘాలన్నీ ఏకం కావాలని,సమానత్వం విముక్తి కోసం మన హక్కులను కాపాడుకోవడానికి ఉద్యమించాలని డా. కె.రజిని కోరారు. ఎన్ఎఫ్ఐ డబ్ల్యూ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి మాట్లాడుతూ మహిళలకు చట్టసభల్లో 33% రిజర్వేషన్లను తక్షణమే అమలు చేయాలనీ డిమాండ్ చేసారు. మహిళలపై హింస, వివక్షకు వ్యతరేకంగా ఎన్ఎఫ్ఐ డబ్ల్యూ పోరాటాలు కొనసాగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి ఫైమీద, ఉపాధ్యక్షురాలు ఎస్. ఛాయాదేవి,జె. లక్ష్మి నేతలు హైమావతి, ప్రమీల,రొయ్యల గిరిజ,మాధవి , అరుణ,చందన, సుజాత,నర్సమ్మ, మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఈస్ట్ జోన్ డీసీపీ నూతన కార్యాలయ భవనం ప్రారంభం..





ప్రజావినికిడి,(అంబర్ పేట్):
హైదరాబాద్ అంబర్ పేట్ నియోజక వర్గంలోని ఈస్ట్ జోన్ డీసీపీ నూతన కార్యాలయ భవనాన్ని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనందం,స్థానిక ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్,మాజీ పార్లమెంట్ సభ్యుడు హనుమంత్ రావ్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రాష్ట్రంలో పోలీసు వ్యవస్థ తీరు ఎంతో బాగుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారని తెలిపారు. ఒక నేరస్థుడు నేరం చేయాలంటే పోలీసులంటేనే భయం ఉండేలా చేయాలని పోలీసులకు సూచించారు. నగరంలో శాంతి భద్రతలను నెలకొల్పే బాధ్యత పోలీసులపై ఎంతైె ఉందన్నారు. స్థానిక ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ నియోజక వర్గంలో పలు సమస్యలను తెలుపడంతో మంత్రి సానుకూలంగా స్పందించారు. అనంతరం హైదాదాబాద్ సీపీ సీవీ ఆనంద్ మాట్లాడుతూ, హైదరాబాద్ ఈస్ట్ జోన్ తో తనకు ఎంతో సంబంధం ఉందని కొనియాడారు. 1982లో ఈస్ట్ జోన్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అప్పుడు బషీర్ బాగ్ సిపి ఆఫీసు బిల్డింగ్ స్థలంలో ఉండేదని గుర్తు చేశారు. తరువాత అక్కడ కమిషనర్ ఆఫీసు కట్టడము వలన డిసిపి సెంట్రల్ జోన్ ఆఫీస్ ఏర్పడిన తర్వాత నేడు డిసిపి ఈస్ట్ జోన్ ఆఫీస్ అంబర్ పేటకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో విక్రమ్ సింగ్ మాన్ ఐపిఎస్ అడిషినల్ సిపి లా అండ్ ఆర్డర్, యం. రమేశ్ ఐపిఎస్ ఐజిపి డిజిపి ఆఫీసు, జోయల్ డెవిస్ ఐపిఎస్,జాయింట్ సిపి ట్రాఫిక్,బాలస్వామి ఐపిఎస్ డిసిపి ఈస్ట్ జోన్,స్నేహా మెహరా ఐపిఎస్ డిసిపి సౌత్ జోన్, చైతన్య కుమార్ డిసిపి ఎస్బి, వైవిఎస్ సుధీంద్ర డిసిపి టాస్క్ ఫోర్స్, కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్,ఇతర పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పదో తరగతి పరీక్షల హాల్ టికెట్లు విడుదల

హైదరాబాద్:మార్చి 7ప్రజావినికిడి:
రాష్ట్రంలో ఈ నెల 21 నుంచి ప్రారంభం కానున్న పదవ తరగతి వార్షిక పరీక్షల హాల్ టికెట్లు విడుదలయ్యాయి.
www.bse.telangana.gov.in% వెబ్సైట్ నుంచి హాల్ టికెట్లు డౌన్లోడ్ చేసుకోవచ్చని ప్రభుత్వ పరీక్షల విభాగం సంచాలకులు ఎ.కృష్ణారావు తెలిపారు. హాల్ టికెట్లను డిఇఒల ద్వారా పాఠశాలలకు పంపించామని, ప్రధానోపాధ్యాయుల ద్వారా విద్యార్థులు హాల్ టికెట్లు పొందాలని తెలిపారు. వివిధ కారణాలతో పాఠశాలల యాజమాన్యాలు హాల్ టికెట్లు ఇవ్వడానికి నిరాకరిస్తే విద్యార్థులు వెబ్సైట్ నుంచి డౌన్లోడ్ చేసుకుని పరీక్షలకు హాజరుకావచ్చని పేర్కొన్నారు. విద్యార్థుల కోసం 040 23230942 ఫోన్ నెంబర్తో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఈ నెల 21 నుంచి ఏప్రిల్ 4 వరకు ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పదో తరగతి పరీక్షలు జరుగనున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా 11,544 పాఠశాలల నుంచి 4.97 లక్షల మంది విద్యార్థులు టెన్త్ పరీక్షలు రాయనున్నారు

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# ఉమ్మడి రాష్ట్రంలో చూసిన కష్టాలు మళ్లీ మొదలు

**మండుటెండలు రాకముందే.. నీటికష్టాలు**

**మంచినీటి కష్టాలు తీర్చడంలో కాంగ్రెస్ విఫలం : హరీశ్‌రావు**

సిద్దిపేట,:మార్చి7(ప్రజావినికిడి: ఉమ్మడి రాష్ట్రంలో తాండవించిన మంచినీటి కష్టాలు మళ్లీ మొదలయ్యాయని, మంచినీటి సమస్యను పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. ఈ తాగునీటి కష్టాలపై హరీశ్‌రావు స్పందించారు. ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండలం చింతకర్ర గ్రామ గిరిజనులు తాగు నీటి కోసం పడుతున్న కష్టం ఇది అని హరీశ్‌రావు పేర్కొన్నారు. ఉమ్మడి పాలన నాటి నీటి గోస దృశ్యాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వల్ల మళ్ళీ చూస్తున్నామని మండిపడ్డారు. మిషన్ భగీరథ నీళ్ల సరఫరాలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యం వేసవి వేళ మారుమూల ప్రజలకు శాపంగా మారిందని పేర్కొన్నారు. భుజాలు కాయలు కాసేలా బిందెలు మోస్తూ, వాగులు, వ్యవసాయ బావుల నుండి నీళ్ళు తెచ్చుకునే దుస్థితిని కల్పించింది. పథకాలు అమలులో వైఫల్యం.. పరిపాలనలో వైఫల్యం.. చివరకు కేసీఆర్ ప్రారంభించిన మిషన్ భగీరథ ద్వారా నీళ్ళు సరఫరా చేయడంలోనూ కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యం చెందిందని హరీశ్‌రావు ధ్వజమెత్తారు.

# కిడ్నాప్ కేసును ఛేదించిన పోలీసులు

## బాలుడిని తల్లిదండ్రులకు అప్పగింత



నల్లగొండ మార్చి7(ప్రజావినికిడి:
నల్లగొండ ప్రభుత్వ అస్పత్రిలో ఈ నెల 4వ తేదీన కిడ్నాప్‌కు గురైన బాలుడిని టూటౌన్ పోలీసులు సురక్షితంగా తల్లిదండ్రులకు అప్పగించారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్రపవార్ ఈ కేసును ఛాలెంజ్‌గా తీసుకుని టూటౌన్ పోలీసులకు మార్గదర్శనం చేస్తూ చేధిచారు. ఎస్పీ పవార్ తెలిపిన వివరాల ప్రకారం బాలుడి తల్లి, ఫిర్యాదుదారు అయిన షమీమున్నీసా గత మూడేళ్ల నుంచి తన భర్త మహ్మద్ అహ్మద్, తన ఇద్దరు పిల్లలు.. కొడుకు అబ్దుల్ రహ్మాన్ (3), కూతురు అలీన (5) లతో కలిసి కడు పేదరికంతో నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో నివాసం ఉంటున్నారు. ఆమె భర్త పెయింటింగ్ పనికి వెళ్తూ కుటుంబ అవసరాలు తీరుస్తున్నాడు. ఈ క్రమంలో ఈ నెల 4వ తేదీన సాయంత్రం 4 గంటలకు బాలుడు అబ్దుల్ రహ్మాన్ ఆసుపత్రి ఆవరణలో ఐస్ క్రీమ్ బండి దగ్గర ఆడుకుంటుండగా నార్కట్‌పల్లి మండలం మాంద్ర గ్రామానికి చెందిన రాపోలు సీతారాములు (40) ఆ బాలుడిని మచ్చిక చేసుకుని మాయమాటలు చెప్పి, కిడ్నాప్ చేసి తీసుకుపోయాడు. బాలుడు కనిపించకపోవడంతో తల్లిదండ్రులు చుట్టు ప్రక్కల వెతికారు. అయినా ఆచూకీ లభించక పోవడంతో నల్లగొండ టూ టౌన్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కిడ్నాప్ కేసు నమోదు చేసుకున్న ఎస్ఐ నాగరాజు వెంటనే రంగంలోకి దిగారు. జిల్లా శరత్ చంద్ర పవార్ కూడా బాలుని ఆచూకీ కోసం ఆరు పోలీస్ బృందాలను ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. నల్లగొండ డీఎస్పీ శివరాంరెడ్డి ఆధ్వర్యంలో నల్లగొండ టూ టౌన్ సీఐ రాఘవరావు పర్యవేక్షణలో బాలుడి ఆచూకీ కనుగొన్నారు. నల్లగొండ టూ టౌఎ రావుల నాగరాజు తన సిబ్బంది సాగర్ల శంకర్, లావూరి బాలకోటి, జానకి రామ్‌తో కలిసి ప్రభుత్వ ఆసుపత్రిలోని టీవీ కెమెరాలు పరిశీలించి నేరస్థుడిని గుర్తించారు. నేరస్తున్ని పట్టుకుని విచారించగా అతని చిన్నమ్మ కూతురు ముద్దముల అరుణకు ముగ్గురు కూతుర్లు జన్మించారని, మగ సంతానం లేకపోవడంతో ఆమె కోసం బాలుడిని కిడ్నాప్ చేసినట్టు ఒప్పుకున్నాడు. దాంతో పోలీసులు అరుణ నుంచి బాలుడిని తీసుకుని తల్లిదండ్రులకు అప్పగించారు. నిందితుడిని రిమాండ్‌కు తరలించారు.

# లింగవివక్ష లేని సమాజమే లక్ష్యం!

**లింగ వివక్షకు దూరంగా మహిళ వారిని సమానంగా ముందుకు నడిపించాలి**



**నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం**

మార్చి7(ప్రజావినికిడి:

1975వ సంవత్సరం నుంచి అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఐక్యరాజ్య సమితి అధికారికంగా నిర్వహించటం ప్రారంభించింది. అంతేకాదు, ప్రతి ఏటా ఏదో ఒక ఇతివృత్తం అంటే థీమ్‌తో ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తోంది. అంతర్జాతీయ మహిళా సమానత్వం 2025 థీమ్‌గా నిర్ణయించారు. అంటే లింగ వివక్ష లేకుండా ముందుకు సాగడం అన్నది ఈయేటి సంకల్పంగా ప్రకటించారు... స్త్రీలు సాధికారత పొందాలంటే వారి ఆకాంక్షలకు సమాజం ఆమోదం తెలపాల్సిందే. ఒక స్త్రీ అంటర్ప్రెన్యూర్ కావాలనుకున్నా, పెద్ద పెద్ద సంస్థల్లో నాయకత్వ స్థానానికి ఎదగాలనుకున్నా, కాన్పు సమయంలో బ్రేక్ తీసుకుని నాలుగైదేళ్ల తర్వాత తిరిగి తన ఉద్యోగం చేయాలని అనుకున్నా, పెళ్లి తర్వాత పై చదువులకు వెళ్లాలను కున్నా, గృహిణిగా ఉంటూ ఇంటిపట్టునే ఏదైనా పనిచేసి సంపాదించాల నుకున్నా వారికి అడ్డుగా నిలవకపోవడమే చేయవలసింది. ఒక అధ్యయనం ప్రకారం స్త్రీలు తమ సంపాదనలో 90 శాతం కుటుంబం కోసం ఖర్చు పెడతారు. పురుషులు నలభై,యాభై శాతం ఖర్చు పెడతారు. స్త్రీలు సాధికారత పొందడం అంటే తాము ఏం చేసినా పడి ఉంటుందనే భావన నుంచి పురుషులను బయట పడేయడం అని అర్థం చేసుకోవాలి. అభివృద్ధి విధాన రూపకల్పనకు సంబంధించి నిర్ణయం తీసుకునే ప్రక్రియలో మహిళలను ఆర్థికంగా భాగస్వాములుగా ఎలా చేయవచ్చో థీమ్ హైలైట్ చేస్తుంది. భవిష్యత్ వైపు అడుగులు వేయాలంటే మహిళలను ముందుకు తీసుకుని వెళ్లడంతో పాటు, లింగవివక్ష లేకుండా చేయాలి. యత్ర నార్యస్తు పూజ్యంతే రమంతే తత్ర దేవతా ....అన్న ఆర్యోక్తిని మననం చేసుకోవడం నిరంతరంగా సాగాలి. ఎక్కడ స్త్రీలు గౌరవించబడతారో అక్కడ దేవతలు పూజలందు కొంటారు. ఎక్కడ స్త్రీలు గౌరవించబడరో అక్కడ ఎంత గొప్ప సత్కార్యాలైననూ ఫలించవు అని మన సంస్కృతి తెలుపుతుంది. ఎక్కడ స్త్రీలు గౌరవింపబడతారో, ఎక్కడ స్త్రీలను దేవతగా భావించి పూజి స్తారో, అక్కడ సర్వసంపదలూ ఉండడమే కాక రథ, గజ, తురగ పదాదులతో కూడిన లక్ష్మీ దేవి అచంచలయై నిలబడుతుంది. విప్లవాత్మక మార్పుల కోసం అడుగు వేయాలని తెలిపింది. మహిళల పురోగతిని నిరోధించే సాంస్కృతిక, చారిత్రక, సామాజిక-ఆర్థిక అవరోధాల అడ్డును తొలగించాలనేది ఈ థీమ్ ముఖ్య ఉద్దేశ్యం.స్త్రీలు సాధికారత, ఆర్థిక స్వావలంబన పొందాలంటే ఆర్థిక అక్షరాస్యత కలిగి ఉండాలి. ముఖ్యంగా దిగువ, మధ్యతరగతి స్త్రీలకు ఆర్థిక అక్షరాస్యతను కలిగించాలి. వ్యక్తిగత ఖర్చులు, కుటుంబ బడ్జెట్, పొదుపు, ఆదాయం తెచ్చే పెట్టుబడి... వీటి గురించి అవగాహన ఉండాలి. 'మీ జీవితం మీ చేతుల్లో ఉండాలంటే' మీ దగ్గర ఎంత డబ్బు ఉండాలి... అందుకు ఏమి చేయాలో తెలుసుకోవాలి. సొంత ఆస్తి, స్వీయపేరు మీద పాలసీలు, ఫిక్స్‌డ్ డిపాజిట్‌లు, షేర్లు, ఎమర్జన్సీ ఫండ్ కలిగి ఉండటం, డిజిటల్ పరిజ్ఞానం పొంది ఉండటం? అంటే ఆర్థిక లావాదేవీలు ఫోన్‌మీద, కంప్యూటర్ మీద చేయగలిగి వేగంగా పనులు నిర్వర్తించ గలగడం. కుటుంబ సౌభాగ్యమే దేశ సౌభాగ్యం అనుకుంటే కుటుంబంలో కీలకమైన వాటాదారైన స్త్రీ ఎంత ఆర్థిక సమృద్ధితో ఉంటే దేశ సమృద్ధి అంతగా పెరుగుతుంది. ఉమెన్స్ డే సందేశం అదే. స్త్రీలు సాధికారత ఎప్పుడు పొందుతారంటే ఆర్థికంగా వారు స్వేచ్ఛ పొందినప్పుడు. స్త్రీలకు సామాజికంగా, కుటుంబ పరంగా హక్కులు ఉంటాయి. అయితే ఆ హక్కులను దక్కించు కోవాలంటే వారికి ఆర్థిక ఆత్మవిశ్వాసం ఉండాలి.'ఎవరో ఒక అయ్య చేతిలో పెట్టడానికి' అనుకునే తల్లిదండ్రులు, భర్త సంపాదన వల్ల మాత్రమే ఆమె బతకాలనుకునే తల్లిదండ్రులు ఆమె చదువును నిర్లక్ష్యం చేయడం గ్రామీణ భారతంలో నేటికీ జరుగుతూనే ఉంది. ఆడపిల్లకు ఆస్తిపాస్తులు ఇచ్చినా చదువు వల్ల వచ్చే, ఆమెకై ఎంచుకునే ఉపాధి నుంచి వచ్చే సంపాదన కలిగించే ఆత్మవిశ్వాసం వేరు. స్త్రీలను 'అదుపులో ఉంచడం' అంటే వారిని ఆర్థిక వనరుల నుంచి దూరంగా పెట్టడమే. కుటుంబపరంగా, సామాజికంగా తన జీవితం ఏ విధంగా గడవాలని స్త్రీ ఆశిస్తుందో ఆ నిర్ణయాన్ని వెల్లడించే శక్తి ఆర్థిక స్వావలంబన వల్ల కలుగుతుంది.

# ఎమ్మెల్సీ సీటు కోసం కాంగ్రెస్‌లో ఆశలు

**5 ఎమ్మెల్సీ స్థానాలకు 20వ తేదీన పోలింగ్**

**కాంగ్రెస్‌కు నాలుగు ఎమ్మెల్సీలు దక్కే అవకాశం**

**సామా రామ్మోహన్ రెడ్డికి ఇచ్చే అవకాశం**



హైదరాబాద్, మార్చి7(ప్రజావినికిడి:
ప్రస్తుతం రాష్ట్రంలో ఎమ్మెల్యే కోటాలో 5 ఎమ్మెల్సీ స్థానాలు ఖాళీగా ఉన్నాయి. మార్చి 29వ తేదీ నాటికి శాసన మండలిలో ఐదు స్థానాలు ఖాళీ కాబోతున్నాయి. ఈ స్థానాలు భర్తీ చేసేందుకు ఎన్నికల సంఘం నోటిఫికేషన్ విడుదల చేసింది. మార్చి 20వ తేదీన పోలింగ్ జరుగనుంది. దీంతో ప్రధాన పార్టీల్లోని ఆశావహులు ఎమ్మెల్సీ సీటు దక్కించుకునేందుకు విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. ముఖ్యంగా అధికార కాంగ్రెస్ పార్టీలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ సీటు పొందేందుకు రాష్ట్ర స్థాయి నుంచి ఢిల్లీ స్థాయి వరకు లాబీయింగ్‌లు చేస్తున్నారు. ఈ 5 సీట్లలో కాంగ్రెస్‌కు 4 దక్కే అవకాశం ఉంది. 4 ఎమ్మెల్సీలు గెలిచే అవకాశం ఉండటంతో కాంగ్రెస్ పార్టీలో ఆశావహుల తాకిడీ ఎక్కువైంది. టిక్కెట్ కోసం ఎవరి ప్రయత్నాలు వారు చేస్తున్నారు. ఎమ్మెల్సీ రేసులో జీవన్ రెడ్డి, జగ్గారెడ్డి, వేం నరేందర్ రెడ్డి, సామ రామ్మోహన్ రెడ్డి, జట్టి కుసుమ కుమార్, కుమార్ రావు, హర్కార వేణు గోపాల్ రావు, అంజన్ కుమార్ యాదవ్, చరణ్ కౌశిక్, సునీతా రావు, సరితా యాదవ్ పేర్లు వినిపిస్తున్నాయి. వీరంతా పార్టీ అధిష్టానాన్ని ప్రసన్నం చేసుకునేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. వరి ప్రయత్నాలు ఎలా ఉన్నా.. ఎమ్మెల్యే కోటాలో టీపీసీసీ మీడియా కమిటీ ఛైర్మన్ సామా రామ్మోహన్ రెడ్డికి ఎమ్మెల్సీ కన్ఫామ్ అయినట్లు సమాచారం అందుతోంది. సామాన్య కార్యకర్త స్థాయి నుంచి టీపీసీసీ మీడియా కమిటీ ఛైర్మన్‌గా, పార్టీ అధికార ప్రతినిధిగా ఎదిగారు సామ. అడ్వకేట్‌గా, మీడియా స్పోక్స్‌పర్సన్‌గా కాంగ్రెస్ పార్టీకి ఎన్నో విధాలుగా సేవలు అందిస్తున్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంలో సామ కృషి కూడా ఉందని ఆ పార్టీ నాయకులే అంటున్నారు. బలమైన బీఆర్ఎస్ పార్టీ నేతలను తన వాగ్ధాటితో ఎదుర్కొని.. ప్రజల్లో నాటి ప్రభుత్వ తీరును, అరాచకాలను, అక్రమాలను ఎండగట్టిన విషయాన్ని గుర్తు చేస్తున్నారు. యువ నాయకుడిగా.. నిత్యం ప్రజలతో మమేకమవుతూ వచ్చిన సామకు ఎమ్మెల్సీ ఇస్తే పార్టీకి మరింత ప్రయోజనం చేకూరుతుందంటున్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సారథ్యంలో పార్టీలో యువతకు అధిక ప్రాధాన్యత ఇస్తూ వస్తున్నారు. యువతకు అవకాశాలు ఇవ్వడం ద్వారా కాంగ్రెస్ మరింత బలపడే అవకాశం అధికంగా ఉంటుంది. అందుకే.. రాష్ట్రంలోనూ యువ నాయకులను పార్టీ ప్రోత్సహిస్తోంది. అందులోనూ సామా రామ్మోహన్ రెడ్డి చాలా నేర్పరి. బీఆర్ఎస్‌లోని అగ్ర నాయకులను సైతం ఎదుర్కొన్న రాజకీయ చతురత కలిగిన నాయకుడు. ఇలాంటి నాయకుడికి ఎమ్మెల్సీ ఇస్తే.. యువతకు మంచి సందేశం పంపినట్లు అవుతుందని పార్టీలోని యువ నాయకులు అభిప్రాయపడుతున్నారు. కేవలం టీపీసీసీ మీడియా కమిటీ ఛైర్మన్‌గానే.. విపక్ష నాయకులను చెడుగుడు ఆడుకుంటున్న సామకు.. ఎమ్మెల్సీ ఇస్తే మరింత బలం చేకూరుతుందని అంచనా వేస్తున్నారు. కష్ట సమయాల్లోనూ కాంగ్రెస్‌కు అండగా ఉంటూ.. కాంగ్రెస్ అధికారి ప్రతినిధిగా సేవలందించిన సామకే ఎమ్మెల్సీ ఇవ్వాలని పార్టీలోని యువ నాయకులు డిమాండ్ చేస్తున్నారు. సామకు ఎమ్మెల్సీ ఇస్తే.. పార్టీలో యువతను మరింత ప్రోత్సహించినట్లు అవుతుందని తమ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# జనసేన తరఫున నాగబాబు నామినేషన్

**వెంట నారా లోకేశ్, నాదెండ్ల మనోహర్**



అమరావతి,మార్చి7(ప్రజావినికిడి: ఎమ్మెల్యేల కోటా ఎమ్మెల్సీ అభ్యర్థిగా జనసేన ప్రధాన కార్యదర్శి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సోదరుడు నాగబాబు నామినేషన్ దాఖలు చేశారు. నాగబాబు అభ్యర్థిత్వాన్ని మంత్రి నారా లోకేశ్, బీజేపీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు బలపరిచారు. రిటర్నింగ్ అధికారిణి వనితా రాణికి నాగబాబు తన నామినేషన్ పత్రాలు సమర్పించారు. నామినేషన్ కార్యక్రమంలో మంత్రి నాదెండ్ల మనోహర్ సహా ఎమ్మెల్యేలు కొణతాల రామకృష్ణ, బొలిశెట్టి శ్రీనివాస్ పాల్గొన్నారు. నాగబాబు అభ్యర్థిత్వాన్ని ప్రతిపాదిస్తూ జనసేన పార్టీకి చెందిన 10 మంది ఎమ్మెల్యేలు సంతకాలు చేశారు. మంత్రి నాదెండ్ల మనోహర్ స్వయంగా ఈ బాధ్యతను తీసుకొన్నారు. ఎమ్మెల్యేలు మండలి బుద్ధ ప్రసాద్, ఆరణి శ్రీనివాసులు, లోకం నాగ మాధవి, పంచకర్ల రమేష్ బాబు, పత్సమట్ల ధర్మరాజు, సుందరపు విజయ్ కుమార్, అరవ శ్రీధర్, పంతం నానాజీ, బత్తుల బలరామకృష్ణలు సంతకాలు చేశారు. ఎమ్మెల్యేలతో పాటు మంత్రి నాదెండ్ల మనోహర్ కూడా సంతకం చేశారు. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నిక నామినేషన్‌లకు మార్చి 10 చివరి గడువు. ప్రభుత్వ సెలవు రోజులు మినహాయించి.. మిగిలిన ఏ రోజైనా ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకూ శాసనసభ భవనంలో నామినేషన్‌లను స్వీకరిస్తారు. మార్చి 11న ఉదయం 11 గంటలకు నామినేషన్‌ల పరిశీలన, మార్చి 13న మధ్యాహ్నం 3 గంటల్లోపు ఉపసంహరణకు అవకాశం ఉంటుంది.

# 12 నుంచి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు

**తొలిరోజు ఉభయసభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగం**

**27 వరకు సాగనున్న సభలు నోటిఫికేషన్ జారీ**



హైదరాబాద్, మార్చి7(ప్రజావినికిడి:
తొలి రోజు ఉదయం పదకొండు గంటలకు సభ ప్రారంభమవుతుంది. ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రసంగిస్తారు. ఈ మేరకు శాసనసభ కార్యదర్శి వి.నరసింహాచార్యులు శు క్రవారం నోటికేషన్ జారీ చేశారు. ఇదిలావుండగా గురువారం రాత్రి జరిగిన మంత్రి వర్గ సమావేశంలో బడ్జెట్ సమావేశాలను ఈ నెల 12 నుంచి 27 వరకు నిర్వహించాలని నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. 12న ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగంతో ప్రారంభమై 13న సభలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ జరుగుతుంది. ఆ మరుసటి రోజు 14న హోలీ పండుగ సెలవు దినం కావడంతో ఈ నెల 15 శనివారం బడ్జెట్ సమావేశాలు ప్రారంభమవుతాయా, లేక శని, ఆదివారాలు సెలవు దినాలు మినహాయించి సోమవారం 17 నుంచి నిరవధికంగా జరుగుతాయా అనేది తెలియాల్సి ఉంది.

# మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి కుటుంబంలో తీవ్ర విషాదం

**రోడ్డు ప్రమాదంలో తీగల కృష్ణారెడ్డి మనవడు మృతి**



హైదరాబాద్, మార్చి7(ప్రజావినికిడి:
మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. తీగల కృష్ణారెడ్డి మనవడు కనిష్క్ రెడ్డి రోడ్డు ప్రమాదంలో దుర్మరణం పాలయ్యాడు. హైదరాబాద్ నగర శివార్లలోని గొల్లపల్లి కలాన్ వద్ద అవుటర్ రింగ్ రోడ్డుపై కనిష్క్ రెడ్డి ప్రయాణిస్తున్న కారును వెనుక నుంచి లారీ ఢీకొట్టింది. తీవ్ర గాయాలపాలైన కనిష్క్ రెడ్డిని అటుగా వెళుతున్న వారు ఆసుపత్రికి తరలించారు. తీవ్ర గాయాలు కావడంతో పరిస్థితి విషమించి కనిష్క్ రెడ్డి మృతి చెందాడు. కనిష్క్ రెడ్డి మరణంతో అతడి కుటుంబం శోకసంద్రంలో మునిగిపోయింది. కనిష్క్ రెడ్డి తల్లి తీగల సునరిత రెడ్డి మూసారాం బాగ్ బీఆర్ఎస్ మాజీ కార్పొరేటర్.

# రెండేళ్లు మహేష్ కి వనవాసం తప్పదు!



ఎస్ ఎస్ ఎంబీ 29 షూటింగ్ ఒడిశాలో జరుగుతోన్న సంగతి తెలిసిందే. ఇప్పటికే రాజమౌళి అండ్ కో స్పాట్ కు చేరుకుని కీలక నటులపై షూటింగ్ మొదలు పెట్టారు. ఈ నేపథ్యంలో తాజాగా సూపర్ స్టార్ మహేష్ కూడా బుధవారం ఒడిశాకు చేరుకున్నారు. అనంతరం దేవ్ మాలి పర్వతంపై బస చేసే ప్రాంతానికి వెళ్లారు. ఆయనతో పాటు వెంట మలయాళం హీరో పృథ్వీరాజ్ సుకుమారన్ కూడా ఉన్నారు.ఈ చిత్రంలో పృథ్వీరాజ్ నటిస్తున్నాడా? లేదా? అని ఇంత వరకూ సందేహాలుండేవి. తాజాగా ఒడిశాలో ఆయన కూడా కనిపించడంతో పృథ్వీ ఎంట్రీ కూడా కన్ఫమ్ అయింది. ఈనెల 28 వరకూ తోలోమాలి, దేవ్ మాలి, మాచ్ ఖండ్ ప్రాంతాల్లో ఎంపిక చేసిన లొకేషన్లలో షూటింగ్ జరుతుంది. తోలోమాలి ప్రాంతంపై ఇప్పటికే చిత్రీకరణ కోసం ప్రత్యేకమైన సెట్లు కూడా వేసారు. మరికొన్ని రోజుల్లో మిగతా నటీనటులు కూడా స్పాట్ కి చేరుకోనున్నారు. మహేష్ ఇలా అడవుల బాట పట్టడం అన్నది చాలా సంవత్సరాలకు జరుగుతోంది. గతలో సైనికుడు సినిమాలో ఓ యాక్షన్ సన్నివేశం కోసం కొన్ని వారాల పాటు ఓ ఏజెన్సీ కొండ, గుట్టల లోయ ప్రాంతంలో షూటింగ్ చేసారు. మహేష్ అడవులకు వెళ్లడం అదే తొలిసారి. ఆ తర్వాత ఏ సినిమా షూటింగ్ కి అడవుల్లోకి వెళ్లలేదు. మళ్లీ రాజమౌళి కారణంగా అడవుల బాట పట్టాల్సి వచ్చింది.ఈ సారి సినిమా మొదలు నుంచి ముగింపు వరకూ మహేష్ కి వనవాసం తప్పదు. ఎందుకంటే ఈ సినిమా కథ అలాంటింది. ఇదొక అడ్వెంచర్ థ్రిల్లర్ చిత్రం. ఆఫ్రికా అడవుల నేపథ్యంతో కూడిన కథ ఇది. దీనిలో భాగంగా ఆఫ్రికాలోనూ చాలా భాగం షూటింగ్ చేస్తారు. ఇప్పటికే కెన్యా లో కొన్ని లొకేషన్లు ఫైనల్ అయిన సంగతి తెలిసిందే. ఒడిశా షెడ్యూల్ పూర్తయిన తర్వాత ఆఫ్రికాకి వెళ్లే అవకాశం ఉంది. అలాగే రామోజీ ఫిలిం సిటీలో షూటింగ్ చేసినా? అందులోనూ అంతా అడవే. అక్కడ ఉన్నఅడవినే కాకుండా...అడవి నేపథ్యంలో భారీ సెట్లు కూడా సినిమా కోసం నిర్మిస్తున్నారు. ఆ రకంగా సినిమా పూర్తయ్యే వరకూ మహేష్ కి వనవాసం తప్పదు.

## కయాదు సెలబ్రిటీ క్రష్



ప్రస్తుతం సోషల్ మీడియాలో తెగ వినిపిస్తున్న పేరు కయాదు లోహర్. రీసెంట్ గా డ్రాగన్ మూవీతో ఆడియన్స్ ను అలరించిన ఈ అస్సాం బ్యూటీ సౌత్ ఇండస్ట్రీలో బాగా బిజీ అయిపోయింది. డ్రాగన్ మూవీలో కయాదు అందానికి, చిలిపితనానికి యూత్ మొత్తం ఫిదా అయిపోయారు. సోషల్ మీడియా ఓపెన్ చేస్తే చాలు ఎక్కడ చూసినా కయాదుకి సంబంధించిన ఫోటోలు, వీడియోలే కనిపిస్తున్నాయి.తక్కువ టైమ్ లోనే యూత్ మనసుల్ని కొల్లగొట్టి క్రష్ గా మారిన కయాదుకి సెలబ్రిటీ క్రష్ ఎవరో తెలుసా? రీసెంట్ గా తమిళనాడులోని ఓ ఈవెంట్ లో అమ్మడిని ఈ ప్రశ్న అడగ్గా అమ్మడు చెప్పిన ఆన్సర్ ఇప్పుడు నెట్టింట వైరలవుతోంది. తన సెలబ్రిటీ క్రష్ దళపతి విజయ్ అని, అందులో ఎలాంటి డౌట్ లేదని అమ్మడు తెలిపింది.దళపతి తన క్రష్ అని చెప్పిన కయాదు, విజయ్ సినిమాలన్నింటిలో తనకు తేరి సినిమా అంటే చాలా ఇష్టమని చెప్పింది. అంతేకాదు, అదే ఈవెంట్ లో కయాదు విజయ్ ఫేమస్ సాంగ్ అపిడి పోడే పొడే సాంగ్ కు స్టేజ్ మీద డ్యాన్స్ వేసి అలరించింది. దీంతో విజయ్ ఫ్యాన్స్ ఆ వీడియోను వైరల్ చేస్తున్నారు. డ్రాగన్ మూవీ ప్రమోషన్స్ టైమ్‌లో టాలీవుడ్ లో తనకు ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ అంటే ఇష్టమని చెప్పిన సంగతి తెలిసిందే.ముగిల్ పేట అనే కన్నడ సినిమాతో సినీ ఇండస్ట్రీకి పరిచయమైన కయాదు ఆ తర్వాత మలయాళంలో ఓ మూవీ చేసింది. అల్లూరి సినిమాతో టాలీవుడ్ లోకి ఇప్పటికే ఎంట్రీ ఇచ్చిన కయాదుకి ఆ సినిమా ఫ్లాప్ అవడంతో పెద్దగా గుర్తింపు రాలేదు. ఇప్పుడు డ్రాగన్ హిట్ అవడంతో అమ్మడికి ఒక్కసారిగా క్రేజ్ పెరిగింది. ప్రస్తుతం కయాదు, విశ్వక్ సేన్ సరసన ఫంకీ సినిమాలో నటిస్తున్న విషయం తెలిసిందే.

## క్యాన్సర్ పై శివరాజ్ కుమార్ డాక్యుమెంటరీ!



క్యాన్సర్ బారిన పడిన సెలబ్రిటీలు తిరిగి కోలుకున్న తర్వాత అవేర్ నెస్ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్న సంగతి తెలిసిందే. మహమ్మారి బారిన పడకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి? క్యాన్సర్ రోగుల పట్ల ఎలా వ్యవహరించాలి? వంటి అంశాలపై ఇప్పటికే చాలా మంది సెలబ్రిటీలు చేయాల్సిందంతా చేసారు. ఇటీవలే కన్నడ నటుడు శివ రాజ్ కుమార్ కూడా క్యాన్సర్ కి సంబంధించి విదేశాల్లో చికిత్స తీసుకుని కోలుకుంటున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో మహమ్మారిపై ఆయన పోరాటాన్ని తెలియజేసేలా ఓ డాక్యుమెంటరీకి సంకల్పించారు. ఇందులో వ్యాధి పట్ల అవగాహన కల్పించడం, బాధితుల్లో ధైర్యాన్ని నింపాలనే ఉద్దేశంతో డాక్యుమెంటరీ చేస్తున్నారు. అమెరికాలో చికిత్స తీసుకున్న సమయంలో డాక్టర్లు నాకెంతో అండగా నిలిచారు. క్యాన్సర్ పై నా పోరును డాక్యుమెంటరీ తీస్తే చాలా మందిలో ధైర్యాన్ని పెంచొచ్చు అని వారు భావించారు. ఈ విషయాన్ని నాతో చెప్పారు%-% అని శివరాజ్ కుమార్ అన్నారు. దీంతో సోషల్ మీడియా వేదికగా శివన్నను ఉద్దేశించి అభిమానులు పోస్టులు పెడుతున్నారు. క్యాన్సర్ జయించిన మీలాంటి వారు మరిన్ని అవేర్ నెస్ కార్యక్రమాలు చేపట్టాలని కోరుతున్నారు. సామాజిక సేవలో శివన్న ఫ్యామిలీ ముందుంటుందని చెప్పాల్సిన పనిలేదు. ఇప్పటికే ఎన్నో చారిటీలు నిర్వహిస్తున్నారు. అనాథ పిల్లలకు, వృద్ధులకు, విద్యార్థులకు తాము చేయాల్సిందల్లా చేస్తున్నారు. ఇలాంటి విషయాల్లో దివంగత నటుడు పునీత్ రాజు కుమార్ మరింత దాతృహృదయంతో వ్యవహరిం చేవారు. ఆయన మరణానంతరం కొందరు పిల్లల బాధ్యతల్ని నటుడు విశాల్ తీసుకున్న సంగతి తెలిసిందే.

## మన లైఫ్ లోకి మళ్లీ మాజీ లవర్ వస్తే!



కిరణ్ అబ్బవరం హీరోగా విశ్వ కరుణ్ దర్శకత్వంలో తెరకెక్కిన సినిమా దిల్ రూబా. రుక్సార్ థిల్లాన్ హీరోయిన్ గా నటించిన ఈ సినిమా మార్చి 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. రిలీజ్ దగ్గర పడుతున్న నేపథ్యంలో చిత్ర యూనిట్ ప్రమోషన్స్ లో భాగంగా దిల్ రూబా ట్రైలర్ ను రిలీజ్ చేసింది. ఈ ట్రైలర్ లాంచ్ ఈవెంట్ లో కిరణ్ అబ్బవరం మీడియాతో పలు విషయాలను షేర్ చేసుకున్నారు. కిరణ్ సినిమాల్లో ఎప్పుడూ లేనంత యాక్షన్ ఈ ట్రైలర్ లో కనిపించడంతో యాక్షన్ హీరో అవాలనుకుంటున్నారా అని మీడియా అడిగిన ప్రశ్నకు తనకు యాక్షన్ హీరో అవాలనే డ్రీమ్ ఉన్నట్టు కిరణ్ తెలిపారు. దాని కోసం ఎంతో ట్రై చేశానని, అందరికీ నచ్చుతుందనుకున్నానని అన్నారు. అయితే తన కోరిక కోసం సినిమాలో ఎక్కడా యాక్షన్ ను పెట్టలేదని, కథలో భాగంగానే దిల్ రూబాలో యాక్షన్ ఉంటుందని కిరణ్ చెప్పారు.ఈ సినిమా కోసం సిక్స్ ప్యాక్ చేశానని కొందరనుకుంటున్నారని, అందులో ఏ మాత్రం నిజం లేదని, సిక్స్ ప్యాక్ అంత ఈజీగా వచ్చేయదని, 2027లో తాను ఓ సినిమాలో ఫిషర్ మ్యాన్ గా కనిపిస్తానని, ఆ సినిమా కోసం బాడీ ఫిట్‌నెస్‌పై ఫోకస్ చేస్తున్నా అని మాత్రమే చెప్పానని, అది అందరికీ వేరేలా అర్థమైందని కిరణ్ తెలిపారు.సినిమా రిలీజయ్యాక ఇందులోని సిద్ధూ క్యారెక్టర్ ను కొంతమంది ఫాలో అవుతారని, మన లైఫ్ లోకి ఎంతమంది వచ్చి వెళ్లిపోయినా మన క్యారెక్టర్ ను మనం మార్చుకోకూడదనే రూల్‌కు సిద్ధూ పాత్ర కట్టుబడి ఉంటుందని చెప్పిన కిరణ్, ఈ సినిమా చూశాక మన లైఫ్ లోకి మళ్లీ మాజీ లవర్ వస్తే బావుంటుందనే ఫీలింగ్ కలుగుతుందన్నారు.చాలా మంది దిల్ రూబా కరెక్ట్ టైమ్ లో రిలీజ్ అవడం లేదని, ఎగ్జామ్స్, ఐపీఎల్ మొదలయ్యే ముందు సినిమాను రిలీజ్ చేస్తున్నామంటున్నారని.. తమ సినిమాకీ, ఐపీఎల్ కు వారం గ్యాప్ ఉందని, ఆ టైమ్ చాలనుకున్నామని, టీమ్ అంతా డిస్కస్ చేసుకుని, సినిమాను ఇంకా పోస్ట్‌పోన్ చేయడం ఇష్టం లేకే ఇప్పుడు రిలీజ్ చేస్తున్నామని చెప్పారు.క మూవీ బ్లాక్ బస్టర్ తర్వాత ఈ సినిమాలో అవసరమైన మేరకు ఓ 10% రీషూట్ చేశామని చెప్పిన కిరణ్, దిల్ రూబాకు క మూవీ సక్సెస్ ఎంతవరకు ఉపయోగపడుతుందనే విషయాన్ని అసలు ఆలోచించలేదని తెలిపారు. ఫ్యూచర్ లో రాయలసీమ బ్యాక్ డ్రాప్ లో సినిమా చేస్తానని, ఆ సినిమా కోసం పంచె కడతానని చెప్తున్న కిరణ్ ప్రస్తుతం దానికి సంబంధించిన స్టోరీ డిస్కషన్స్

## సంక్రాంతి కంటెంట్ తో రవితేజ!



మాస్ మహారాజా రవితేజ తన కెరీర్‌లో ఎప్పుడూ వరుసగా సినిమాలను లైన్‌లో పెట్టే హీరోల్లో ఒకరు. కమర్షియల్ సినిమాలతో పాటు కొత్త జానర్‌లను ఎక్స్‌ప్లోర్ చేయడం కూడా ఆయన స్పెషాలిటీ. తాజాగా మరో ఆసక్తికరమైన ప్రాజెక్ట్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఈసారి రవితేజ సంక్రాంతిని టార్గెట్ చేస్తూ పర్ఫెక్ట్ కంటెంట్ సినిమాను రంగంలోకి దింపనున్నట్లు తెలుస్తోంది. ఈ ఏడాది సంక్రాంతికి వస్తున్నాం సినిమా పొంగల్ హిట్టుగా 300 కోట్లు రాబట్టింది. సంక్రాంతి టైమ్ లో మంచి ఫ్యామిలీ కామెడీ సినిమా పడితే ఎలా ఉంటుందో వెంకీ అనిల్ కాంబో నిరూపించింది. ఇక ఇప్పుడు అదే ఫార్ములాతో మాస్ రాజా కాంబో సెట్ చేస్తున్నట్లు టాక్. దర్శకుడు కిషోర్ తిరుమలతో రవితేజ ఒక సినిమా చేయనున్న విషయం తెలిసిందే. ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర సినిమాస్ ఈ చిత్రాన్ని భారీ స్థాయిలో నిర్మించబోతోంది. అయితే ఈ సినిమాకు బీవీఎస్ రవి కథ అందించనున్నట్లు తెలుస్తోంది. వాంటెడ్, జవాన్ సినిమాలతో డిజాస్టర్ అందుకున్న దర్శకుడు రవి అంతకుముందు రైటర్ గా రవితేజ సినిమాలకు వర్క్ చేశాడు. ఇక ఇప్పుడు రవితేజను ఎట్రాక్ట్ చేసే కథ అందించినట్లు తెలుస్తోంది. ఇప్పటివరకు రవితేజ నటించిన కమర్షియల్ ఎంటర్‌టైనర్ సినిమాల కంటే ఇది పూర్తిగా డిఫరెంట్ కాన్సెప్ట్‌తో ఉండనుందని టాలీవుడ్ వర్గాలు చెబుతున్నాయి. ఈ సినిమా కథ ప్రత్యేకంగా నిలుస్తుందని ఇప్పటికే ఇండస్ట్రీలో చర్చ మొదలైంది. ఇంట్లో ఇల్లాలు, వంటంట్లో ప్రియురాలు - సంక్రాంతికి వస్తున్నాం.. లాంటి షేడ్స్ ఉన్న కథ అనే టాక్ వస్తోంది, అది సరైన కమర్షియల్ ట్రీట్మెంట్‌తో రాబోతుందని అంటున్నారు. ఓ వ్యక్తి కుటుంబ జీవితం, అతని రొమాంటిక్ కోణం, ఈ రెండింటి మధ్య వచ్చే మజా, ఎమోషన్స్, కన్ఫ్లిక్ట్‌ను కిషోర్ తిరుమల తన స్టైల్‌లో చూపించబోతున్నారని సమాచారం. కిషోర్ తిరుమల గతంలో రామ్‌తో 'నేను శైలజ', 'ఉన్నది ఒకటే జిందగీ' వంటి ఎమోషనల్, ఫీల్-గుడ్ ఫిల్మ్స్ చేశారు. అలాగే రవితేజతో గతంలో 'రామారావు ఆన్ డ్యూటీ' సినిమాకు స్క్రిప్ట్ అందించిన బీవీఎస్ రవి, ఈసారి డిఫరెంట్ స్టోరీతో వచ్చారని తెలుస్తోంది. రవితేజకి కొత్త యాంగిల్ చూపించేలా ఈ కథ ఉండబోతోందని టాక్. ఇక ఈ సినిమా సంక్రాంతి 2026 విడుదలకు సిద్ధమవుతోందని సమాచారం.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613